జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 366 విశాఖపట్నం | మంగళవారం 20 సెప్టెంబరు 2022 | 8 పేజీలు | వెల : 5.00

# రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది చంద్రబాబే..

## అసెంబ్లీలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి



అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన ఘనత చంద్రబాబుదేనని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఏపీ అసెంబ్లీలో సీఎం మాట్లాడుతూ వెయ్యి కోట్లతో పార్క్ వస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నార న్నారు. గతంలో కంటే వైసీపీ పాలనలోనే పారిశ్రామిక డెవలప్ మెంట్ ఎక్కువగా జరుగుతోం దన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో దేశంలోనే ఏపీ నెంబర్ వన్ గా ఉందన్నారు. చంద్రబాబు దావోస్ నుంచి తెచ్చిన పెట్టుబడుల కన్నా వైసీపీ ప్రభుత్వం తెచ్చిన పెట్టుబడులే ఎక్కువ అన్నారు.

తెలుగుదేశం పార్టీపై శాసనసభ వేదికగా ఏపీ సీఎం వైఎస్.జగన్మోహన్ రెడ్డి మరోసారి ఫైర్ అయ్యారు. ప్రశ్నోత్తరాల సమయంలో పోలవరం ప్రాజెక్టు వలన ముంపునకు గురైన నిర్వాసితుల భూములకు పరిహారంపై తెలుగుదేశం పార్టీ సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, డాక్టర్ నిమ్మల రామానాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, అచ్చెన్నాయుడు అడిగిన ప్రశ్నలకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు సమాధానం ఇచ్చారు. పోలవరం సాగునీటి ప్రాజెక్టు వలన ముంపునకు గురైన నిర్వాసితుల భూములకు నష్టపరిహారంగా ప్రతి ఎకరాకు రూ.10 లక్షల ఇస్తామని జీవో ఇచ్చిన మాట వాస్తవమేనా అని టీడీపీ సభ్యులు అడగ్గా.. అది వాస్తవం కాదని మంత్రి అంబటి రాంబాబు సమాధానం ఇచ్చారు. దీనిపై తెలుగుదేశం పార్టీ సభ్యులు సంతృప్తి చెందకపోవడంతో నేరుగా ఈ అంశంపై సీఎం జగన్మోహన్ రెడ్డి మాట్లాడారు. ఈసందర్భంగా తెలుగుదేశం పార్టీ సభ్యుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో చర్చ, వాస్తవాలు బయటకు వెళ్లకూడదనే ఉద్దేశంతో సభ సజావుగా జరగకుండా టీడీపీ సభ్యులు అడ్డుపడుతున్నారని జగన్ మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టును నాశనం చేసింది చంద్రబాబు నాయుడేనని, ఆయన ఎమ్మెల్యేగా కూడా అన్ ఫిట్ అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పోలవరం ప్రాజెక్టు విషయంలో ఆర్ అండ్ ఆర్ పరిహారం కింద గతంలో రూ. 6.86 లక్షలు ఇస్తే, అధికారంలోకి వచ్చాక రూ. 10 లక్షలు ఇస్తామని చెప్పామని.. చెప్పిన మాట ప్రకారం దీనిపై జీవో కూడా జారీ చేశామని సీఎం జగన్ స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు పునరావాసం పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. 14,110 మంది నిర్వాసితులుకు రూ. 19, 060 కోట్లతో పునరావాసం కల్పిస్తున్నామని, తమ ప్రభుత్వం చెప్పిన మాటకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. మొదట స్పిల్‌వే, అప్రోచ్ పనులు పూర్తి చేయాలని, ఆ తర్వాత కాపర్ డ్యాం కట్టాల్సి ఉందని సీఎం జగన్మోహన్ రెడ్డి తెలిపారు. (మిగతా 2లో..)

## మార్పుకు నాంది పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

### డాక్టర్. కటికల శివభాగ్యారావు



విజయవాడ (ప్రజాపాలన ప్రతినిధి ):దేశ ప్రగతికి ప్రతిబంధకాలుగా మన నాయకులు మన ప్రజల ఆలోచనలను తయారుచేస్తున్నారని అన్నారు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ కన్వీనర్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశాన్ని 75 సంవత్సరాల నుంచి పరిపాలిస్తున్న రాజకీయ వ్యవస్థ లోని నాయకులు,. మనకంటే ఏ రంగంలో కూడా అభివృద్ధి చెందని పాకిస్తాన్ ను శత్రుదేశం గా చూపించి ద్వేషాన్ని పెంచి పోషించి ఆదేశంతో పోటీపడే విధంగా ప్రజలను ద్వేషపూరితంగా తయారు చేస్తున్నారు తప్ప మనకంటే చిన్న దేశాలు అభివృద్ధి చెందిన దేశాలైన సింగపూర్ ,ఇజ్రాయిల్ ,జపాన్ దేశాలను పోటీదేశాలుగా మన ప్రజలకు చూపించకపోవడం వల్ల ప్రజల ఆలోచనలు అభివృద్ధి బాటలో కాకుండా ద్వేష భావంతో రగిలి మత ద్వేషాలకు పరుగులు తీసే విధంగా చేస్తూ దేశాభివృద్ధిని తుంగలో తొక్కుతున్నారన్నారు. రాజకీయ నాయకులు వారి పిల్లలకు మాత్రం మంచి మార్కులు వచ్చే పిల్లలను చూపించి అంతకంటే మంచి మార్కులు రావాలని చెప్తున్నారని,వారి పిల్లలకు ఒక సూత్రం ,దేశానికి మరొక సూత్రం పాటిస్తున్నారని ఇది మన రాజకీయ నాయకుల దేశభక్తి కి తార్కాణం అన్నారు.పూలే అంబేద్కర్ వాదులారా మన దేశాన్ని మనం రక్షించుకోవాలి అభివృద్ధి చేసుకోవాలి. ముందుకు కదలిరండని ఆయన పిలుపు నిచ్చారు.

## కార్గిల్‌ను వణికించిన భూకంపం..

### రిక్టర్ స్కేల్‌పై 4.3 తీవ్రతతో ప్రకంపనలు



న్యూఢిల్లీ : కేంద్ర పాలిత ప్రాంతమైన లడఖ్‌లోని కార్గిల్‌ను భూకంపం వణికించింది. సోమవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో రిక్టర్ స్కేల్‌పై 4.3 తీవ్రతతో ప్రకంపనలు వచ్చినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. కార్గిల్‌కు 64 కిలోమీటర్ల దూరంలో, భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు పేర్కొంది. అయితే, భూకంపం కారణంగా ఎలాంటి నష్టం జరిగినట్లుగా నివేదికలు అందలేదని అధికారులు పేర్కొన్నారు. రెండు రోజుల కిందట లేహ్‌లో భూకంపం సంభవించింది. గత నెలలో జమ్మూ ప్రాంతంలోని దోడా, రియాసి, కిష్త్వార్, ఉధంపూర్ జిల్లాల్లో 13సార్లు భూకంపాలు నమోదయ్యాయి.



## ఏపీ డిప్యూటీ స్పీకర్ గా కోలగట్ల వీరభద్రస్వామి..

అంతరాత్మ ప్రతినిధి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా కోలగట్ల వీరభద్రస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏపీ డిప్యూటీ స్పీకర్ గా ఎన్నికైన కోలగట్ల వీరభద్రస్వామికి రాష్ట్ర ముఖ్యమంత్ర వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు అభినందనలు తెలిపారు. కోన రఘుపతి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేశారు. రెండున్నర సంవత్సరాల తర్వాత కొత్తవారికి అవకాశం ఇవ్వాలంటూ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రూపొందించుకున్న నిబంధనల ప్రకారం, కోన రఘుపతి రాజీనామా చేశారు. ప్రస్తుతం ఏపీ డిప్యూటీ స్పీకర్ గా కోలగట్ల వీరభద్రస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు..

## వివేకా హత్య కేసులో.. సీబీఐ, ఏపీ ప్రభుత్వానికి సుప్రీం నోటీసులు



దిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేయాలంటూ ఆయన కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణమురారి ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది.సీబీఐ విచారణలో ఎటువంటి పురోగతి కనిపించటం లేదని.. కేసులో నిందితులుగా ఉన్న వారంతా బెయిల్‌పై బయటకు వచ్చి సాక్షులను బెదిరిస్తున్నారని సునీత తరపున న్యాయవాది సిద్దార్థ లూత్రా వాదనలు వినిపించారు. సాక్ష్యాలను చెరిపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఏపీ ప్రభుత్వం కూడా ఈ కేసులో ఎలాంటి సహాయ సహకారాలు అందించడం లేదని కోర్టుకు తెలిపారు. అనంతరం స్పందించిన న్యాయస్థానం.. సునీత లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పాలంటూ సీబీఐ, ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను సుప్రీంకోర్టు అక్టోబర్ 14కు వాయిదా వేసింది.

## కాంగ్రెస్ చీఫ్‌గా రాహుల్ గాంధీ..!

### ఏడు రాష్ట్రాల పార్టీ శాఖల తీర్మానాలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని రాహుల్ గాంధీ తిరిగి చేపట్టాలనే డిమాండ్ ఆ పార్టీ వర్గాల్లో ఊపందుకుంది. పార్టీ అధ్యక్ష పగ్గాలు రాహుల్ గాంధీకి అప్పగించాలని కోరుతూ పలు రాష్ట్రాలు తీర్మానాలను ఆమోదిస్తున్నాయి. పార్టీ చీఫ్‌గా రాహుల్ తిరిగి కీలక బాధ్యతలు చేపట్టాలని తొలుత రాజస్థాన్ కాంగ్రెస్ కమిటీ కోరగా పార్టీ అధ్యక్ష బాధ్యతలను రాహుల్‌కు అప్పగించాలని కోరుతూ ఏడు రాష్ట్రాల పార్టీ శాఖలు ఇప్పటివరకూ తీర్మానాలను ఆమోదించాయి. 2017లో రాహుల్ గాంధీ పార్టీ అధ్యక్ష పదవిని చేపట్టేముందు పార్టీ రాష్ట్ర శాఖలు ఈ తరహా తీర్మానాలను ఆమోదించాయి. సెప్టెంబర్ 18న చత్తీస్‌ఘఢ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు రాహుల్ గాంధీని పార్టీ జాతీయ అధ్యక్షునిగా చేయాలని కోరుతూ తీర్మానం చేయగా, గుజరాత్ పార్టీ రాష్ట్ర శాఖ కూడా యువ నేత రాహుల్ గాంధీ దేశ యువత ఆకాంక్షలకు ప్రతిరూపమని, ఆయనకే పార్టీ పగ్గాలు అప్పగించాలని తీర్మానించింది. ఇక తమిళనాడు, బిహార్ కాంగ్రెస్ కమిటీలు కూడా తమ రాష్ట్ర విస్తృత కార్యవర్గ సమావేశాల్లో పార్టీ అధ్యక్షుడిగా రాహుల్ గాంధీని బలపరుస్తూ తీర్మానాలు చేశాయి. ఇక సోమవారం మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్ పార్టీ శాఖలు కూడా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ వైపు మొగ్గుచూపుతూ తీర్మానించాయి. కాగా, అక్టోబర్ 17న కాంగ్రెస్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్నాయి.

## బీజేపీలో చేరిన పంజాబ్ మాజీ సీఎం అమరీందర్



న్యూఢిల్లీ : పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ సోమవారం బీజేపీ పార్టీలో చేరారు. అలాగే ఆయన పార్టీ పంజాబ్ లోక్ కాంగ్రెస్‌ను కాషాయ పార్టీలో విలీనం చేశారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిరణ్ రిజిజు బీజేపీ కండువా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించగా.. మరో కేంద్రమంత్రి నరేంద్ర తోమర్ సభ్యత్వాన్ని అందజేశారు. అంతకు ముందు అమరీందర్.. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డాతో భేటీ అయ్యారు. ఇదిలా ఉండగా.. పంజాబ్ ఎన్నికలకు ముందు అమరీందర్ సింగ్ కాంగ్రెస్‌ను వీడి.. కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. (మిగతా 2లో..)

## ఏపీలో అధికార, ప్రతిపక్షాలు విఫలం : ఎంపీ జీవీఎల్



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నాయకులు ప్రజలకు మేలు చేయడంలో విఫలమయ్యారని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహరావు ఆరోపించారు. ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెడుతోందన్నారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పనులను వైసీపీ ప్రభుత్వం తామే చేసినట్లు ప్రచారం చేసుకుంటోందన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతే అని స్పష్టం చేశారు. టీడీపీ, వైసీపీ హయాంలో రాయలసీమలో ప్రాజెక్టులు ఒక్కటైనా పూర్తి చేశారా అని ప్రశ్నించారు. ఒకరు అమరావతి, మరొకరు విశాఖలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని మండిపడ్డారు. వెనుకబడిన ప్రాంతాల కేటాయింపులపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## వర్లకుమార్ నిరాహార దీక్షను భంగ్నం చేసిన పోలీసులు...



మచిలీపట్నం టౌన్ :19 సెప్టెంబర్ ప్రజాపాలన:గత మూడు రోజులుగా తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలకు జరిగిన అన్యాయంపై నిరాహార దీక్ష చేస్తున్న పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వరల కుమార్ రాజా నిరాహార దీక్షను సోమవారం సాయంత్రం పోలీసులు బలవంతంగా దీక్షకు భంగం కలిగించి పామర్రు నుంచి మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రులకు చికిత్స కోసం తరలించారు. కాగా వరల కుమార్ రాజా ఆరోగ్య స్థితిగతుల గురించి తెలుసుకోవడానికి తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రివర్యులు దేవినేని ఉమా,వరల రామయ్య, మాజీ ఎంపీ కొనకల్లు నారాయణ రావు, లు మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు జరిగిన అన్యాయంపై వర్ల కుమార్ రాజా మూడు రోజులుగా నిరసన దీక్ష చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోగా, అరెస్టు చేసి మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తలలించరు అని కాగా వర్ల కుమార్ రాజాకు సుగర్ లెవెల్స్ తగ్గటం తో డాక్టర్స్ సూచన మేరకు విజయవాడ ఆసుపత్రికి తరలిస్తురని తెలిపారు.

## ఘనంగా 149వ వాకర్స్ కౌన్సిల్ మీటింగ్



తిరుపతి,ప్రజాపాలన ప్రతినిధి: ,ఉదయం తిరుపతి మంగళం రోడ్డు నందు గల కొండా కళ్యాణ మండపం లో వాకర్స్ ఇంటర్నేషనల్ 149వ కౌన్సిల్ మీటింగ్ అట్టహాసంగా వకార్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ అర్కాట్ కృష్ణప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నకు ముఖ్యఅతిథిగా వకర్స్ ఇంటర్నేషనల్ అద్యక్షులు నేతాజీ సుబ్బారెడ్డి విచ్చేశారు.ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ అద్యక్షులు సుబ్బారెడ్డి మాట్లాడుతూ వాకర్స్ సభ్యులు వివిధ ప్రాంతాల్లో అసోసియేషన్స్ గా ఏర్పడి సమాజసేవ చేస్తున్నారని, అంతేకాక ఆరోగ్య అవగాహన సదస్సులు, మెడికల్ క్యాంపులు, బ్లడ్ బ్యాంక్ లు నిర్వహిస్తున్నారని చెప్పారు. తరువాత వివిధ ఏరియాల గవర్నర్లను వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వ వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు హనుమంతరావు, కృష్ణ కుమారి, నాగభూషణం,ఎలక్ట్ ప్రెసిడెంట్ సుంకర రవీంద్ర, డా.రవిరాజు, రీజినల్ కౌన్సిలర్ శరత్ రాజు,కోనేటి రవిరాజు, రెడ్డి వారి ప్రభాకర్ రెడ్డి, జే అర్ ప్రతాప్, గోపి ప్రసాద్, శ్రీరాములు, రామమూర్తి, కే అర్ సుబ్రమణ్యం, శంకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## నగరిలో ఘనంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మొట్టమొదటిసారి సమావేశం



ప్రజాపాలన ప్రతినిధి: చిత్తూరు జిల్లా నగరి పట్టణంలో మొట్టమొదటి సారిగా డాక్టర్ పి.సంపత్ కుమార్( జాతీయ అధ్యక్షులు నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) ఆధ్వర్యంలో ఈ సమావేశములో అందరు పాల్గొన్నారు ,మానవ హక్కులు గురించి చైర్మన్ డాక్టర్ పి సంపత్ కుమార్ వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ ఎం.బుల్లెట్ రవి, మరియు చిత్తూర్ డిస్టిక్ కన్వీనర్ రమణ మరియు తిరుపతి జిల్లా ప్రెసిడెంట్ రమేష్ బాబు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర మరియు చిత్తూరు జిల్లా ఉప అధ్యక్షులు జి. ప్రతాప్ చిత్తూరు జిల్లా మీడియా సెక్రెటరీ ఎల్.కోదండ రామన్, చిత్తూరు జిల్లా వెల్ఫేర్ సెక్రెటరీ ఏ ఆర్ బాబు, రాయలసీమ డివిజన్ లీగల్ సెక్రటరీ అడ్వకేట్ సోమ సుందరం నగిరి నియోజవర్గం ఇంచార్జ్ ఏ.కే శ్రీధరన్ స్పెషల్ టీం మెంబర్ పిఎస్ సూర్యనారాయణ నగిరి అర్బన్ ఇంచార్జ్ టి. శంకర్ , తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి మహిళ వెల్ఫేర్ ఎల్.గాయత్రి తదితరులు ఈ సమావేశంలో హాజరయ్యారు. లి లిసౌత్ ఇండియా ఇంచార్జ్ వీ.టీ. భాస్కరన్ ఈ సమావేశమునకు ఏర్పాట్లు చేశారు

## మండల కమిటీ సమావేశం



ప్రజాపాలన ప్రతినిధి: మన్యం పార్వతిపురం జిల్లా దివ్యాంగుల పరిరక్షణ సేవాసమితి ఆధ్వర్యంలో కొమరాడ మండలంలో మండల కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎస్ సురేష్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో దివ్యాంగులందరినీ కూడా ఐక్యం చేయుటకు, స్థిరమైన కమిటీ ఏర్పాటు చేయుటకు మండల మరియు గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఈ సమావేశంలో చర్చించుకోవడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి కె రమేష్, జాయింట్ సెక్రెటరీ బి. కృష్ణ కొమరాడ మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## తుగ్లక్‌ను మించి ప్రజలను అష్టకష్టాలు పెడుతూ.. చోద్యం చూస్తున్నముఖ్యమంత్రి జగన్



చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : తుగ్లక్‌ను మించి ప్రజలను అష్టకష్టాలు పెట్టి, చోద్యంచూస్తున్న ముఖ్యమంత్రి జగన్‌కు,అసమర్ధ పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడవలసిన సమయం ఆసన్నమైందని, టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎం.ఎం.కొండయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 1వవార్డులో చేపట్టిన బాదుడేబాదుడు కార్యక్రమంఉద్దేశించి, టీడీపీ ఇంచార్జి కొండయ్య మాట్లాడుతూ,వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత, అన్నిరంగాలను సర్వనాశనం చేస్తూ, ప్రజా వ్యతిరేకపాలనకు తెరలేపారని ఆరోపించారు. రాష్ట్ర ప్రజలపై పన్నుల భారం, ఆర్టీసీ ఛార్జీల పెంపు, నిత్యావసరవస్తువుల ధరల పెంపు లాంటి ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ, పేద ప్రజలకు పెను భారం గా మారిందని దుయ్యబట్టారు.చెత్త మీద పన్ను, విద్యుత్‌చార్జీలపెంపు లాంటి, తుగ్లక్ నిర్ణయాలతో, ప్రజలపై భారంవేసి, తమాషా చూస్తున్నా రని ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు.రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధి చెందాలంటే, రాబోయేఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించి, రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో టిడిపిసీనియర్‌నాయకులు డేటానాగేశ్వరరావు, ఉసురు పాటి సురేష్,అనపర్తి.రత్నబాబు, అనపర్తివనజ,ఏసోబు, యాతంవిజయ్, హరికృష్ణ తదితరనాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## తెదేపా పర్చూరు బీసీ సెల్ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాసరావు, జగన్





పర్చూరు, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : పర్చూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా శివరాత్రి శ్రీనివాసరావు, కూరపాటి జగన్ లు ఎన్నికయ్యారు. ఈ మేరకు నూతన కమిటీ వివరాల్ని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా చిన్నగంజాం మండలం పెద్దగంజాంకు చెందిన దండుప్రోలు తిరుపతిరావు (బాబులు), పర్చూరు కు చెందిన దాసరి రామ్మోహన్రావు, ఇంకొల్లు మండలం పావులూరు గ్రామానికి చెందిన తన్నీరు రామాంజనేయులు,అధికార ప్రతినిధులుగా కారంచేడు మండలం ఆదిపూడి గ్రామానికి చెందిన దాసరి నాగమల్లేశ్వరరావు, కారంచేడు మండలం తిమిడిదపాడు గ్రామానికి చెందిన పట్నం వీరాంజనేయులు,కార్యనిర్వాహకకార్యదర్శులుగా చిన్నగంజాం మండలంమోటుపల్లి గ్రామానికి చెంది న కొక్కిలిగడ్డ రామాంజనేయులు, యద్దనపూడి మండలం అనంతవరం గ్రామానికి చెందిన కుంచాల ఆంజనేయులు, ఇంకొల్లుకు చెందిన నాగండ్ల వెంకట సురేష్, పర్చూరు మండలం నూతలపాడు గ్రామానికి చెందిన, అద్దంకి రామ సుబ్బారావు, యద్దనపూడికి చెందిన ఉప్పుతోల్ల పుల్లయ్య, అలాగే కార్యదర్శులుగా మార్టూరు కు చెందిన ఉప్పు గురవయ్య, ఇంకొల్లుకు చెందిన గుంజి నాగేశ్వరరావు, యద్దనపూడి మండలం పూనూరు చెందిన బట్టు శ్రీను, ఇంకొల్లు మండలం దుద్దుకూరు కు చెందిన మల్లెం రవి, కారంచేడు మండలం స్వర్ణ కు చెందిన నల్లమోతు ల సాంబయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా, చిన్నగంజా మండలం కడవకుదురుకు చెందిన నక్కల శ్రీను ను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడు తూ, తెలుగుదేశం పార్టీ బీసీల పార్టీ అన్నారు. బీసీల అభ్యున్నతికి, తెలుగుదేశం కృషి ఎనలేనిదన్నారు. తెలుగుదేశం పార్టీ పూర్వవైభ వానికి, నూతన కమిటీ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. అందరి సమన్వయంతో పని చేసి, పార్టీని అధికారంలో తీసుకురావాలన్నారు.

## విద్యార్థులకు మెరుగైన ఉపాధి కల్పించేందుకై, నరేంద్ర ఐటిఐ వారి కృషి ప్రశంసనీయం: మున్సిపల్ కౌన్సిలర్ గుండాల సలోమి



చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : విద్యార్థులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, శ్రీ నరేంద్ర ఐటిఐ కళాశాల ప్రతినిధులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని, చీరాల మున్సిపల్ 33వ వార్డు కౌన్సిలర్ గుండాల సలోమి అన్నారు. చీరాల మరియమ్మ పేటలోని శ్రీ నరేం ద్ర ఐటిఐ కళాశాలలో, పట్టభద్రుల సభా వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి.ఐ.ఐ.టీ. లకు ధీటుగా ఐ.టీ.ఐ.లలో కూడా, కాన్వకేషన్ సెమినార్లు ఏర్పాటు కు, ప్రధాన మంత్రి ఉత్తర్వులు జారీ చేయటం హర్షనీయమని కరస్పాండెంట్ రవికుమార్, ప్రిన్సిపాల్ బాబావలి లు అన్నారు. చీరాల మరియమ్మపేట లోని శ్రీ నరేంద్ర ఐటీఐ కాలేజీ లో, కాన్వకేషన్ సెమినార్ నిర్వహించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్, ప్రిన్సిపాల్ బాబావలి లు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఐ.ఐ.టీ.లకు ధీటుగా ఐ.టీ.ఐ.లలో కూడా, కాన్వకేషన్ సెమినార్ లను ఏర్పాటుచేసి, పీ.ఎం.కె.వై, పీ.ఎం.కె.లను, అమలు చేసి, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, నాంది పలకమని, ఉత్తర్వులు జారీచేయటం హర్షనీయమని, 2020-22 బ్యాచ్ నందు, ఫిట్టర్, డ్రాఫ్ట్ మెన్ సివిల్ కోర్సులలో పాసైన విద్యార్థినీ,విద్యార్థులకు, కౌన్సిలర్ సలోమి చేతులమీదుగా సర్టిఫికెట్లు అందజేశామని, కళాశాల ప్రిన్సిపాల్ కె. వి. బాబావలి తెలిపారు. సర్టిఫికెట్లు పొందిన విద్యార్థినీ విద్యార్థు లు, సమయం వృధా చేసుకోకుండా, అప్రెంటీస్ షిప్ లేదా ప్రభుత్వ, లేదా ప్రైవేటు ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుని జీవనోపాధి పొందాలని, ప్రస్తుతం ఐటిఐకోర్సులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు.ఐటిఐలో అడ్మిషన్లు జరుగుతున్నాయని, అడ్మిషన్స్ కావలసినవారు, 9949140621 నంబర్ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అండ్ మేనేజర్ తేళ్ల.రవికుమార్, ప్రిన్సిపాల్ కె.వి.బాబావలి, యు.గోపీనాథ్, డి. ప్రవీణ్ కృష్ణ, తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది చంద్రబాబే..

(మొదటి పేజీ తరువాయి)

రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీ సభ్యులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని సీఎం జగన్ టీడీపీ సభ్యులపై మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు కోసం ఏం చెప్పామో.. ఆ చెప్పినదానికి ఒక జీవోను 30 జూన్ 2021న ఇచ్చామని జీవో ప్రతిని టీడీపీ సభ్యులకు చూపించారు సీఎం జగన్. పోలవరం బాధితులకు పునరావాసం పూర్తికాగానే పరిహారం బదిలీ చేస్తామని స్పష్టం చేశారు. కేంద్రప్రభుత్వం నుంచి రూ.2,900 కోట్ల నిధులు రావాల్సి ఉందని, ఆ నిధులు బ్లాక్ కావడం వెనుక ఘనత చంద్రబాబుదేనని ఎద్దేవా చేశారు. ఆనాడే కేంద్రాన్ని నిలదీయాల్సింది పోయి ఇప్పుడు తమను విమర్శిస్తున్నారని మండిపడ్డారు. పోలవరం పనులు.. నిర్వాసితులకు అందిన పరిహార విషయంలో చంద్రబాబు హయాంలో గణాంకాలు.. తమ ప్రభుత్వ గణాంకాలు పరిశీలిస్తే ఎవరికి చిత్తశుద్ధి ఎంత ఉందో స్పష్టం అవుతుందని సీఎం జగన్ తెలిపారు. ప్రాజెక్టు పనులకు సంబంధించిన స్లైడ్స్ వేసి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా చూపించారు. చంద్రబాబు నాయుడు తప్పుడు నిర్ణయాల వల్లే పోలవరం ప్రాజెక్టు ఆలస్యం అవుతుందన్నారు.

## బీజేపీలో చేరిన పంజాబ్ మాజీ సీఎం అమరీందర్

(మొదటి పేజీ తరువాయి)

అయితే, అమరీందర్ భార్య ప్రణీత్ కౌర్ పాటియాల ఎంపీగా గెలుపొందగా.. ఆమె కాంగ్రెస్‌లోనే కొనసాగనున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కెప్టెన్ కాంగ్రెస్‌ను వీడి.. 'పంజాబ్ లోక్ కాంగ్రెస్' పేరుతో వేరు కుంపటి పెట్టుకున్నారు. అప్పట్లో ఆయన తనయుడు రణిందర్ సింగ్ బీజేపీతో సమన్వయం చేసుకుంటూ టికెట్ల పంపిణీలో కీలక పాత్ర పోషించారు. అయితే, పంజాబ్‌లో ఆప్ ప్రభంజనం ముందు కాంగ్రెస్, బీజేపీ సహా ఏ పార్టీ నిలువలేకపోయాయి.ప్రస్తుతం పంజాబ్‌లో పార్టీని పటిష్టం చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నది. ఈ క్రమంలోనే బలమైన సిక్కు నేత కోసం వెతుకున్నది. మాజీ సీఎం అమరీందర్‌కు ప్రధాని మోదీకి వ్యక్తిగతంగా మంచి సంబంధాలున్నాయి. అమరీందర్ కాంగ్రెస్ నుంచి రెండుసార్లు పంజాబ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయన బీజేపీలో చేరడంతో ఆయన పాత్రేంటి అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం ఆయన వయసు 80 సంవత్సరాలు. 75 సంవత్సరాలు పైబడిన నేతలకు బీజేపీ టికెట్లు ఇవ్వని విషయం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో బీజేపీలో ఆయన పాత్ర ఏంటన్నది తెలియాల్సి ఉన్నది.

## జగన్ రెడ్డి పాలనలో సంక్షోభంలో వ్యవసాయం



చీరాల, సెప్టెంబర్ 19, ప్రజాపాలన : రాష్ట్రంలో జగన్ మూడున్నరేళ్ల పాలనలో అన్నదాతలు తీవ్రసంక్షోభంలో కూరుకుపోయారని, తెలుగు దేశం పార్టీ చీరాల నియోజకవర్గ ఇంచార్జ్ యం. యం. కొండయ్య ఆవేదన వ్యక్తం చేశారు. చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వ్యవసాయ సంక్షోభం, రైతులఇబ్బందులపై టీడీపీ ఇంచార్జ్ కొండయ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కొండ య్య మాట్లాడుతూ, ఆర్భాకేల పేరుతో ఆర్భాటమే తప్ప, రైతుకు ఒరిగింది ఏమీ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ధాన్యం బకాయిలు పెట్టిన చరిత్ర జగన్ రెడ్డిదేనన్నారు. ఎక్కువ అప్పులున్న రైతు కుటుంబాల్లో ఏపీ ప్రథమ స్థానంలో ఉందని, రైతు ఆత్మహత్యల్లో ఏపీ దేశంలోనే 3వ స్థానానికి, కౌలు రైతు ఆత్మహత్యల్లో 2వ స్థానానికి చేరినా, ముఖ్యమంత్రి జగన్ చలించకపోవడం, అతని రాక్షస మనస్తత్వానికి నిదర్శన మన్నారు. అన్నదాతలను ఆదుకునేందుకు చంద్రన్న అమలుచేసిన రైతు రుణమాఫీ, అన్నదాత సుఖీభవ తదితర అనేక పథకాలను రద్దు చేశా రన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేవలం రూ.37,500 మాత్రమే ఇస్తూ,రూ.67,500 ఇస్తున్నట్లు అబద్ధం చెబుతూ, ప్రజలను, రైతులను మభ్యపెడుతున్నార న్నారు.టీడీపీ పాలనలో అమ లైన రైతు రథం, ఎన్టీఆర్ జల సిరి, పంట కుంటలు, నీరు-చెట్టు వంటి పథకాలను రద్దు చేయడమే కాకుండా,వైసీపీ అధికారంలోకి వచ్చాక, వరి రైతులకు కనీస మద్దతు ధర లభించడం గగనమై పోయిందన్నారు.వైసీపీ నేతలు, దళారులు, మిల్లర్లు కలిసి రైతులను దోచుకుంటున్నారని, క్వింటాలుకు 20కిలోల ధాన్యాన్ని అదనంగా గుంజు కుంటూ, దౌర్జన్యం చేస్తూ, అధికారం ఉందని విర్రవీగుతున్నారన్నారు. దేశమంతా పెద్దఎత్తున అమలవుతున్న వ్యవసాయ యాంత్రీకరణ పథ కాలకు, కూడా ఏపీలో మంగళం పాడేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్ కే చెల్లిందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టి, రైతు మెడకు ఉరి బిగిస్తున్నారని ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు.గ్యాస్‌సబ్సిడీ ఇస్తామని ఎగనామం పెట్టిన విధంగానే, రాబోయే రోజుల్లో మీటర్లకు రైతు లే బిల్లులు చెల్లించాల్సిన దుస్థితి వస్తుందని,10 ఎకరాలకు పైబడి సాగుచేసే రొయ్యలు, చేపల చెరువులకు అందించే విద్యుత్ యూనిట్ కి, రూ.3.85 భారం మోపి వారిని సంక్షోభంలోకి నెట్టడమే కాకుండా,ఎనర్జీ ట్యాక్స్ సైతం రూపాయి పెంచడంతో, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీల ఆదాయం పెంపు కోసం వరి, ఆక్వా రైతులపై సెస్ భారం మోపి, పాడిరైతు లకు లీటర్ పాలకు రూ.4 బోనస్ ఇస్తామనే జగన్ రెడ్డి హామీ నెరవేర్చలే దన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ రైతులకు అన్యా యం చేస్తూ, వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. సమావేశం లో తెలుగు రైతు నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, రైతు సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఐఎఫ్ఎమ్ఏ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా స్టార్ మస్తాన్




విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి :దేశ వ్యాప్తంగా తొమ్మిది రాష్ట్రాలలో ( ఢిల్లీ , ముంబాయి, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, కేరళ, తెలంగాణ ) దిగ్విజయంగా తన నూతన శాఖలను ప్రారంభించిన ఇండియన్ ఫిలిం మేకర్ అసోసియేషన్ ( ఐఎఫ్ఎమ్ఏ) నేడు ఆంధ్రప్రదేశ్లో కూడ ప్రారంభిస్తుందని, అందుకుగాను ఐఎఫ్ఎమ్ఏ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా స్టార్ మస్తాన్ ను ప్రకటిస్తున్నామని అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఆయనకు అందజేస్తామని ఐఎఫ్ఎమ్ఏ నేషనల్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఐఎఫ్ఎమ్ఏ కర్ణాటక అధ్యక్షులు దిలీప్ కుమార్ లు తెలిపారు.ఈ మేరకు సోమవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ ఐఎఫ్ఎమ్ఏ లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఆర్టిస్టు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో కూడా ఉపయోగించుకోవాలని లక్ష్యమే తమ సంస్థ ఏర్పాటు ఉద్దేశమన్నారు. అనంతరం ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షుడు స్టార్ మస్తాన్ మాట్లాడుతూ తమ ఐఎఫ్ఎమ్ఏ లో సభ్యత్వాన్ని చిత్ర పరిశ్రమలో ఉన్న 24 క్రాఫ్ట్ ఆర్టిస్టులు తీసుకొని ఆ కార్డును దేశవ్యాప్తంగా మీ ప్రతిభని వ్యాప్తి చెందేవిధంగా అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్ఎమ్ఏ నేషనల్ ప్రెసిడెంట్ మధు చంద్రారెడ్డి , ఐఎఫ్ఎమ్ఏ హానర్ ప్రెసిడెంట్ జాలాది విజయలక్ష్మి, ఐఎఫ్ఎమ్ఏ జాయింట్ సెక్రెటరీ జి.మురళి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా గురజాల , శ్రీపురం సాంబశివరావు లకు కాపు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం తరఫున చేసిన సన్మానం చేస్తున్న దృశ్యం

## అవయవదాతకు జోహార్లు



విజయుగనగరం, ప్రజాపాలన ప్రతినిధి: విజయనగరము జిల్లా రాజం మండలం పోగిరి గ్రామానికి చెందిన యు.ఆదిలక్ష్మి (46) బ్రెయిన్ కి సంభందించిన అనారోగ్య సమస్య్ వలన ట్రీట్మెంట్ కోసం విశాఖ లోని ఓమ్ని హాస్పిటల్‌లో చేరారు..చికిత్య లో వుండగానే బ్రెయిన్ డెడ్..ఆమె అల్లుడు సురేష్‌కుమార్, అడ్వకేట్ అఖిల భారత శరీర అవ యువ దాతల సంఘం లో క్రియా శీల కార్య కర్త కావటం తో కుటుంబ సభ్యులను ఒప్పించి ఆదిలక్ష్మి గారి అవయువాలను దానం చేయటానికి కుటుంబ సభ్యులను ఒప్పించారు..ఆంధ్రప్రదేశ్ జీవన్ దాన్ వారి అధ్వర్యంలో ఆమె రెండు కిడ్నీ లు, లివర్,కార్నియా లు సేకరించారు... అవయువ దాత ఆదిలక్ష్మి గారికి జోహార్లు...సురేష్ కుమార్ కి అభినందనలు.

## క్రైస్తవ జీవితం చాలా విలువైనది: డాక్టర్ ముల్లర్



నందిగామ సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి:స్థానిక పాత బైపాస్ రోడ్డులోని పరిశుద్ధ మార్గపు పరిచర్యల ప్రార్ధనా మందిరంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ మం డల ప్రత్యేక సమావేశం మండల అధ్యక్షులు జోసెఫ్ అధ్యక్షతన జరిగినదిఈ సమావేశానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షు లు డాక్టర్ జార్జి ముల్లర్ మాట్లాడుతూ క్రైస్తవ జీవితం భూమి మీద చాలా విలువైనదని, ఏసుక్రీస్తు సూచించి న మార్గములో ప్రతి పాస్టరు నడుచుకుంటే క్రైస్తవ్యం యొక్కవిలువ సమాజంలో ఉన్నతంగా ఉంటుందని, ఏసుక్రీస్తు బోధనలు సమాజానికి ఇప్పుడు ఎంతో అ వసరం అని తెలియజేశారు. ఈ సమావేశానికి ఎన్టీఆ ర్ జిల్లా అధ్యక్షులు హానోకు, కోస్టల్ కోఆర్డినేటర్ పాల్ శంకర రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమా ర్,గౌరవాధ్యక్షులు జకరయ్య, ఏసుబాబు, మాధవరా వుతదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రీడలకు సగిలేరు గురుకులం విద్యార్థులు ఎంపిక



కడప జిల్లా బద్వేల్ ప్రజాపాలన ప్రతినిధి: బి.కోడూరు మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం విద్యార్థులు టెన్నిస్ వాలీబాల్ క్రీడలో జిల్లా స్థాయి లో జూనియర్, సీనియర్ విభాగం లో 8 మంది రాష్ట్ర స్థాయి కి ఈ నెల 26,27 న విశాఖ పట్నం జిల్లా సబ్బవరం నందు జరిగే పోటీలకు ఎన్నికవడం జరిగింది అని కళాశాల ప్రిన్సిపాల్ నిరంజన్ వర ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. విద్యార్థులు కూడా మాకు లభించిన ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకుంటామని తెలిపారు, ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు బొల్లు రామమోహన్, గురు రత్నం, బాలుతదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ కోడెల శివరాం అధ్వర్యంలో 13వ రోజు కొనసాగిన అన్న క్యాంటీన్



సత్తైనపల్లి ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ కోడెల శివప్రసాదరావు చారిటబుల్ ట్రస్టు అధ్వర్యంలో సత్తెనపల్లి యన్,టి,ఆర్ భవన్ వద్ద డాక్టర్ కోడెల శివరాం గారు నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 13 వ రోజు కూడా కొనసాగించారు. అన్న యన్,టి,ఆర్ ఆశయసాధన కోసం, నారా చంద్రబాబు నాయుడు గారి సంకల్పం కోసం ప్రతి పేదవాడికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచన తో వరుసగా 13 వ రోజు అన్న క్యాంటీన్ లో కోడెల శివరాం గారు ఉచితభోజనాలు వేర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పల్నాడు జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు సయ్యద్ పెద కరిముల్లా, పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి, పోతుగంటి నరసింహారావు, బండారు నాగరాజు, షేక్ మీరా హుసేన్, షేక్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర తెలుగు దేశం పార్టీ బిసి సాధికార సమితి కమిటీ ప్రమాణ స్వీకారానికి తరలిరండి: పెంద్ర రమేష్



అయినవిల్లి : సెప్టెంబర్ 19 ప్రజాపాలన ప్రతినిధి :2022 సెప్టెంబర్ 21 బుధవారం మధ్యాహ్నం 02:00 గంటలకు విజయవాడ సిటీలోని ఎ.కన్వెన్షన్ నందు. మాజీ మంత్రి పోలిట్ బ్యూరో సభ్యులు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అధ్యక్షతన జరుగు టిడిపి రాష్ట్ర బీసీ సాధికార సమితి కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని తరలి రావాలనిసాధికార సమితి ఎం బీసీ కన్వీనర్ పెంద్రరమేష్ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు విచ్చేయుచున్నారు. కావున ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా రమేష్ కోరుతూ .అమలాపురం పార్లమెంట్ తెలుగు దేశం పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంత కుమారి మరియు మాజీ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రామచంద్రపురం నియోజవర్గం ఇన్ చార్జి రెడ్డి సుబ్రహ్మణ్యం చేతుల మీదగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ విభాగం "లోగో" పోస్టల్ ను సోమవారం ఉదయం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి ఎంబీసీ కన్వీనర్ పెంద్రరమేష్ మాట్లాడుతూ..రాష్ట్ర నలుమూలలనుండి ఎం బి సి లంతా పెద్ద ఎత్తున, తరలి వచ్చి. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో .పెంద్ర ప్రసాద్.వాడపల్లి హరీష్.పెంద్ర కోటయ్య. పెంద్రరాజు. వాడపల్లి కృష్ణుడు. పెంద్ర చిన్న. వాడపల్లి రాజేష్. ఎంబీసీ నాయకులు పాల్గొన్నారు.

## వర్ల కుమార్ రాజా దీక్షకు సంఘీభావం తెలిపిన మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



పామర్రు సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం న్యాయం చేయాలనే ఉ ద్దేశంతో వర్ల రామయ్య కుమారుడైన వర్ల కుమార్ రా జా నిరవధిక దీక్ష పూనారు ఈ దీక్షకు సంఘీభావంగా నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య జగ్గ య్యపేట మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాత య్య తెదేపా నాయకురాలు ఆచంట సునీత నంది గామ పట్టణ తెలుగుదేశం అధ్యక్షులు యేచూరి రా ము తదితరుల దీక్ష స్థలికి వెళ్లి ఆయన దీక్షకు సంఘీ భావం ప్రకటించారు ఈ సందర్భంగా తంగిరాలసౌమ్య మాట్లాడుతూవర్ల కుమార్ రాజా గత 3 రోజులుగా నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారన్నారు దీక్షకు సం ఘీభావంగా నందిగామ నుండి రావడం జరిగిందన్నా రురాజా దీక్ష ఉద్దేశం బడుగు బలహీనర్గాలకు న్యా యం చేయాలని చేస్తున్నారనితెలిపారుఈ ప్రభుత్వం లో దళితుల మీద అనేక దాడులు చేస్తున్నారో చూస్తు న్నాందళితులను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తు న్నారన్నారుమాస్క్ పెట్టుకోలేదు కిరణ్ అనే యువ కుడిని ఏ విధంగా చంపారో ,అక్రమ ఇసుక రవాణా అడ్డుకున్నందుకు దళితుల మీద దాడి చేశారన్నారు రాబోయే రోజుల్లో ఇదే బడుగు బలహీనవర్గాల ప్రజ లు ముఖ్యమంత్రి చేసిన మోసం తెలుసుకుని బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు.

## ప్రైవేట్ వెహికల్ ప్రయాణం ప్రమాదకరం

**ఆర్టీసీ ప్రయాణం శ్రేయస్కరం అనుకునే ప్రజల నమ్మకాన్ని వమ్ము చేస్తున్న ఆర్టీసీ వ్యవస్థ**



కంచికచర్ల సెప్టెంబర్ 19 ప్రజా పాలన ప్రతినిధి: మం డల కేంద్రమైన కంచికచర్ల ఆర్టీసీ బస్టాండ్ లో చుట్టు పక్కల గ్రామాల నుండి ప్రయాణం చేసే ప్రజలు బస్సు లో ప్రయాణించేం దుకు చాలా ఇక్కట్లు పడుతున్నట్లు చుట్టుపక్కల ప్రజలు వాపోతున్నారు.ప్రవేటు వాహ నాలు ఆటోకానీ మొదలగు వాహనాలలో ప్రయాణం ప్రమాద కరంగా ఉ ంటుందని, ఆర్టీసీ బస్సులలో ప్ర యాణం ప్రమాదకలకు గురి కాకుండా సకాలంలో బ స్సుల లో ప్రయాణం చేయొచ్చని నమ్మకంతో ప్రయా ణించే ప్రజలు,ఆర్టీసీ బస్సు స్టాండ్ లో పల్లె వెలుగు బ స్సులు పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించి ఇక్కట్లుకు గురి చేస్తున్నారని పలువురు అభిప్రాయప డుతున్నారు. క్రమబద్ధీకరణగా బస్సులు టైముకు న డవని పరిస్థితుల్లో చుట్టుపక్కల ఉన్న ప్రయాణించే ప్రజలు ఎక్కువై బస్సుకు పరిమితికి మించి ఎక్కుతు న్నారని అలాకాకుండా టైం ప్రకారం ఆర్టిసి బస్సు కానీ పల్లె వెలుగు బస్సులే కానీ సకాలంలో వచ్చిన ఎడల ఇన్ని వికట్లకు గురికాకుండా ప్రయాణం ప్రమాదకరం గా మారకుండా జరుగుతుందని మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలఅభిప్రాయపడుతు న్నా రు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్ర జల ఇక్కట్లను గుర్తించి ఇబ్బందులకు గురికాకుండా ప్రయాణికులకు హ్యాపీ జర్నీగా సమకూర్చాలని వా రు సహకరించాలని ముక్తకంఠంతో వేడుకుంటున్నా రు.

## వినుకొండ నియోజకవర్గంలో బలపడుతున్న జనసేన పార్టీ: నక్క రమణ రావు



వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర జనసేన లీగల్ సెల్ మీటింగ్ కి వినుకొండ నియోజవర్గం నుండి న్యాయవాదులు నక్క రమణ రావు ,వరగాని శివశంకర్ బాబు చౌదరి ,మారెళ్ళ సీతారామాంజనేయులు, మాదగాని రవికుమార్, మూడవత్ సాంబశివ నాయక్, తదితరులు పాల్గొని విజయవంతం చేసారని గుంటూరు జిల్లా జనసేన పార్టీ లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి లాయర్ నక్క రమణ రావు అన్నారు.

## తెలుగుమహిళ మండల కమిటీ ప్రమాణస్వీకారం



బాపట్ల జిల్లా ప్రజాపాలన: సెప్టెంబర్ 19: బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశననరేంద్రవర్మఆదేశానుసారం నూతనంగా ఎన్నుకొన్న పిట్లవానిపాలెం తెలుగు మహిళ కమిటీ ప్రమాణస్వీకారం మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అత్యంత అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు దివి శివరాం ముఖ్య అతిథిగా వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతూ..తెలుగు మహిళ పిట్లవానిపాలెం మండల తెలుగుమహిళ అధ్యక్షురాలిగా డా. గ్లోరియానెట్ సౌపాటి, ఉపాధ్యక్షురాలుగా రాజ్యలక్ష్మి,ప్రధాన కార్యదర్శి గా సాంబశివమ్మా లను నియమించడం జరిగింది. ఇతర కమిటీ సభ్యులుగా అనూష కంచర్ల, కావ్య జెట్టి,సరోజిని, రత్నకుమారి,అరుణ,శ్రీవల్లి, మానస లను నియమంచడం జరిగింది.మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ వారికి సామాజిక,ఆర్థిక భద్రత కల్పించింది తెలుగుదేశం పార్టీ మాత్రమెఆడవాళ్లకు ఆస్తిలో సగా భాగం వాటా కల్పించిన మహనీయులు స్వర్గీయ నందమూరి తారకరామారావువైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్రంలో మహిళల మీద రోజురోజుకు అత్యాచారాలు,దాడులు పెరిగిపోయాయి.. మహిళల భద్రత ప్రభుత్వం గాలికొదిలేసింది. బాధిత మహిళలకు అండగా వారికి న్యాయం జరిగే వరకు తెలుగు మహిళలు అండగా నిలవాలి.బాపట్ల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పటిష్ఠతకు మహిళలు నడుం బిగించి కృషి చేయాలని లినరేంద్ర వర్మలి పిలుపునిచ్చారు.

## పోలవరం విషయంలో సీఎం జగన్ చెప్పినవన్నీ అబద్ధాలే: టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనంద్ సాగర్



అమలాపురం( ప్రజాపాలన):పోలవరం ప్రాజెక్టు విషయంలో సీఎం జగన్ చెప్పినవన్నీ అబద్ధాలేనని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మోకానంద సాగర్ ఆరోపించారు ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నిధులు రాకపోవడానికి కారణం టిడిపి అధినేత చంద్రబాబు అని జగన్ చేసిన ఆరోపణలు ఆయన తీవ్రంగా ఖండించారు పోలవరం ప్రాజెక్ట్ పూర్తి చేసే సమర్ధత లేని కారణంగానే తప్పుడు ఆరోపణ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.


మాస్టర్ కీ TV
అసెంబ్లీ నియోజకవర్గాల
ఆంధ్ర ప్రదేశ్ కంటెంట్ ఓనర్స్

భారతదేశంలో ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే మీడియా ,కొన్ని వర్గాలు, కొన్ని పార్టీల చేతిలో కీలుబొమ్మగా ఉన్న విషయం విధితమే. దీని వలన , మూడవ ఎస్టేట్స్ అయినటువంటి పార్లమెంట్, ఎగ్జిక్యూటివ్, జ్యూడిషరీ వ్యవస్థలోని తప్పిదాలు ప్రపంచానికి తెలియపరచలేకపోతుంది. మరీ ముఖ్యంగా ఈ దేశం బాగుండాలని కోరుకునే అభ్యుదయవాదులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, క్రిస్టియన్, ముస్లిం, మైనార్టీలు వారి సమస్యలు ప్రభుత్వాలకు తెలియకపోవడం వలన దేశాభివృద్ధిలో బహుజనులు పాలు పంచుకోలేక పోతున్నారు.

అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చెప్పిన విధంగా
"పక్షికి రెక్కలు లేకపోతే ఎగురలేదు, బహుజనులకు మీడియా లేకుంటే అభివృద్ధి లేదు"
అని చెప్పిన దాన్ని స్ఫూర్తిగా తీసుకుని స్నేహ గ్రూప్ ఆచరిస్తుంది.

స్నేహ గ్రూప్ ఆధ్వర్యంలో మాస్టర్ కి టీవీ ఛానల్ (అంబేద్కర్ టీవీ ఛానల్) ను ,అంబేద్కర్ స్థాపించిన మూక్ నాయక్ పత్రిక 100 సంవత్సరములు ,స్నేహ క్లబ్ 20 సంవత్సరములు సందర్భంగా కేబుల్ ఛానల్ గా ప్రారంభించడం జరిగింది.

బహుజనులు వంద కోట్ల పెట్టుబడి పెట్టి ఛానల్ పెట్టలేరు. కాబట్టి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని 294 అసెంబ్లీ నియోజకవర్గాలలో 294 వ్యక్తులను గాని / సమూహాలను గాని చానల్ ఓనరుగా నియమిస్తూ వారి పెట్టుబడికి నష్టం లేకుండా ,ఆయా నియోజకవర్గాలలో నిజమైన ఓనరుగా హక్కులను ఇస్తున్నాము .

ఈ దిగువ తెలిపిన వ్యక్తులకు /సమూహాలకు నియోజకవర్గ ఓనర్లుగా గా నియమించి హక్కును ఇవ్వడం జరిగింది.

| S.No. | Name of the Content Owner | Contact No. | Name of the Constituency |
|---|---|---|---|
| 1 | ALLADI PUNNA RAO | 9440524478 | VIZAG-NORTH ASSEMBLY CONSTITUENCY |
| 2 | GURAJALA SRINIVAS | 9441503772 | BAPATLA ASSEMBLY CONSTITUENCY |
| 3 | GUDURU SEETHAMAHALAXMI | 9701488194 | VEMURU ASSEMBLY CONSTITUENCY |
| 4 | G.MANORANJAN | 9866377475 | VSP-SOUTH ASSEMBLY CONSTITUENCY |
| 5 | DR. PEDDAPALLI APPARAO | 9246616864 | CHODAVARAM ASSEMBLY CONSTITUENCY |
| 6 | DR. PM RAJU | 9948298328 | VIZAG- EAST ASSEMBLY CONSTITUENCY |
| 7 | N.SANDHYA | 7798832998 | BHIMLI ASSEMBLY CONSTITUENCY |
| 8 | VISWANATH.V | 7396969069 | NANDIGAMA ASSEMBLY CONSTITUENCY |
| 9 | P.VENKATA LAKSHMI | 7989397525 | CHANDRAGIRI ASSEMBLY CONSTITUENCY |
| 10 | SN.DR.M.VENKATESHWARA RAO | 9885111978 | VIZAG ASSEMBLY CONSTITUENCY |
| 11 | A. RAMADEVI | 9494153247 | PONNUR ASSEMBLY CONSTITUENCY |
| 12 | A.SREEDHAR | 9491664469 | TENALI ASSEMBLY CONSTITUENCY |
| 13 | I.SUBHAS CHANDRA BOSE | 8897415430 | ANAPARTHI ASSEMBLY CONSTITUENCY |
| 14 | PEDDAPALLI PARVATHI | 9246616864 | MADUGULA ASSEMBLY CONSTITUENCY |
| 15 | SMT. M SWARUPA RANI | 9948298328 | PENDURTHI ASSEMBLY CONSTITUENCY |
| 16 | K.VARAPRASADA RAO | 9440320562 | REPALLE ASSEMBLY CONSTITUENCY |
| 17 | Y.BHUPATHI RAO | 7893413727 | CHIRALA ASSEMBLY CONSTITUENCY |
| 18 | UNDAVALLI SRINIVASA RAO | 89853 63226 | ANNAKAPALLI ASSEMBLY CONSTITUENCY |
| 19 | P.PARAMASIVAN | 9440077239 | TIRUPATI ASSEMBLY CONSTITUENCY |
| 20 | M.RAJENDRA PRASAD | 99488 87983 | VIZAG - WEST ASSEMBLY CONSTITUENCY |

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 20, సెప్టెంబరు 2022

## ఉచితాల పేర రాష్ట్రాల హక్కులపై దాడి

ఉచితాలపై జరుగుతున్న చర్చ వేటిని ఉచితాలంటారనే అంశాన్ని తెర మీదకు తెచ్చింది. అంతేగాక, పేదలకు ఉచితాల పంపిణీ వల్ల కలిగే పర్యవసానాలు, ఆర్థిక స్థిరత్వంపై చూపే ప్రభావం, న్యాయ వ్యవస్థ తన ఔన్నత్యాన్ని దాటి శాసన వ్యవస్థ పరిధులలోకి జొరబడి రాజకీయ ప్రక్రియలో తలదూర్చడంలోని ఔచిత్యం...వంటి అంశాలను కూడా కదిలించింది. అయితే, సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న విషయం మాత్రం అంతగా దృష్టిని ఆకర్షించలేదు.రాష్ట్రాలు 'ఉచిత పథకాల' సంస్కృతికి తలొగ్గుతున్నాయని, ఎక్కువగా ఉచితాలిచ్చేసి ఆర్థిక స్థిరత్వానికి ముప్పు తెస్తున్నాయని ఆరోపణలు వెలువడు తున్నాయి. ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ "రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకోకుండా ఉచితాలు కురిపిస్తే, అది భవిష్యత్ తరాలకు "భారమవుతుందని" ముక్తాయించారు. ఉచితాలు పొందేవారు వాటి కోసం ఏమీ చెల్లించకపోవడం వలన వాటిని మరొకరు (భవిష్యత్ తరాలవారు) భరించాల్సి వస్తుందని" సెలవిచ్చారు. ఉచితాలు పంచడం రాష్ట్రాల బాధ్యతారాహిత్యమా? అది భవిష్యత్ తరాలకు భారమవుతుందా? అనేది అసలైన ప్రశ్న. ఈ ఆరోపణ రాష్ట్రం అప్పులు చేసి పంచడం మొదలు పెట్టినప్పుడు వాస్తవమవుతుంది. అప్పుడు ఉచితాలు ఈ తరం వారు పొందగా, అప్పులు తీర్చాల్సిన బాధ్యత భవిష్యత్ తరాలపై పడుతుంది. అసలు ఉచితాలు అంటే ఏమిటి? వాటిని ఏమేరకు ఇవ్వవచ్చు? లేదా రాష్ట్రాలు భరించవచ్చు? అనేది ఇప్పుడు చర్చించాల్సి ఉంది.ఉచితాలు ప్రభుత్వాల ఖర్చులలో ఒక భాగం. ఎఫ్.ఆర్.బి.ఎం చట్టంలో ఒక కీలకమైన అంశం లోటును పూర్తిగా నిర్మూలించడం. అంటే తెచ్చిన అప్పులను ఉచితాలతో సహా ఏ ఖర్చులకూ వాడకూడదు. మొత్తం ప్రభుత్వాల ఖర్చులో పెన్షన్లు, జీతాలకు, వడ్డీలకు దాదాపు 50-55 శాతం ఖర్చవుతుంది. ప్రభుత్వాలు లోటు లేని బడ్జెట్లను రూపొందించకుంటే, ఇతర సామాజిక, ఆర్థిక అభివృద్ధి పనులకు పోగా ఉచితాలు పంచడానికి పెద్దగా మిగలదు.కేంద్రమా? రాష్ట్రాలా? ఎవరు ఆర్థికంగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నారు? అన్నదే అసలైన ప్రశ్న. 2000-01లో రాష్ట్రాలు, కేంద్రం మొత్తంగా కలిసి ఏర్పడ్డ లోటు స్థూల జాతీయ ఉత్పత్తిలో 6.45 శాతానికి చేరుకుంది. ఇది అత్యధికం. కేంద్రం లోటు స్థూల జాతీయోత్పత్తిలో 3.91 శాతం ఉండగా, రాష్ట్రాల లోటు 2.54 శాతంగా ఉంది. ఎఫ్.ఆర్.బి.ఎం చట్టం చేసిన తర్వాత ఈలోటు గణనీయంగా తగ్గి, 2010-11 సంవత్సరంలో రాష్ట్రాలు కేంద్రం కలిపి చేసిన ఖర్చుల లోటు 3.20గా ఉంది. 2010-11లో కేంద్ర ప్రభుత్వ రెవెన్యూ లోటు 3.24 ఉంటే, రాష్ట్రాలన్నీ 0-4 శాతం మిగులులో ఉన్నాయి.అప్పటి నుండి రాష్ట్రాల సరాసరి లోటు, కోవిడ్ వచ్చే వరకు చాలా తక్కువగా ఉంది. దాదాపు 0.05 మాత్రమే ఉండింది. కేంద్రం లోటు మాత్రం 3.15 శాతం చుట్టూ తిరుగుతుండింది. దీనంతటినీ చూస్తే మనకు రాష్ట్రాలు బాధ్యతాయుతంగా ఉన్నాయని కేంద్రమే తెలివి తక్కువగా వ్యవహరించిందని అర్థం అవుతుంది. ఈ వ్యత్యాసం ఆర్థిక లోటు విషయంలో స్పష్టంగా కనిపిస్తుంది. అందువలన కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి గారు తమ విధానాలను ఆత్మ విమర్శనాత్మకంగా పరిశీలించుకోవాలి. తమ విధానాలు ఎక్కువ ఉచితాలు పంచుతున్నాయో లేదో గమనించుకోవాలి.కేంద్రం ఎన్నయినా ఉచితాలు ఇవ్వవచ్చని, రాష్ట్రాలు మాత్రమే ఆర్థిక నియంత్రణ కలిగి ఉండాలని భావిస్తున్నట్టుగా బిజెపి వైఖరి ఉంది. యు.పి ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం ఈ ఉచితాల ఆశ చూపే నెగ్గిందన్నది బహిరంగ రహస్యం. 2011 జనాభా లెక్కల ప్రకారం యు.పి లో 3.34 కోట్ల కుటుంబాలు ఉన్నాయి. యు.పి లో ఎన్నికలు రాగానే ప్రధానమంత్రి 'జన్ ధన్ యోజన' కింద 7.86 కోట్ల ఖాతాలు తెరిచారు. అందులో 5.33 కోట్ల కుటుంబాలకు రూపీ కార్డులు మంజూరు చేశారు.బ్యాంక్ ఆఫీసర్ల సంఘం నాయకుడు థామస్ ఫ్రాన్సిస్ మాటల్లో... దాదాపు 3.4 కోట్ల మంది ముద్రా లోన్ కింద రూ.18,000 అప్పులు తీసుకున్నారు. ఈ అప్పులన్నీ క్రెడిట్ గ్యారంటీ ఫండ్ ట్రస్ట్ ఫర్ మైక్రో అండ్ స్మాల్ ఎంటర్ప్రైజెస్ (సి.జి.టి.ఎం.ఎస్.ఇ) పథకం కింద చేర్చబడ్డాయి. అందువలన ఒకవేళ ఈ అప్పులు తీర్చకపోయినా బ్యాంకులకు నష్టం కలగదు. అలాగే పి.ఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు 7.8 లక్షల ఆర్థిక సహాయం అందింది. 2019-2022లో 'అటల్ పెన్షన్ యోజన' కింద యు.పి లో 5 కోట్ల మందికి బీమా సౌకర్యం కల్పించబడింది. ప్రభుత్వం తన చేతులు కాల్చుకోకుండా ఈ పథకాలన్నీ ప్రభుత్వ బ్యాంకుల ద్వారానే అందించబడడం ఆశ్చర్యం కలిగిస్తుంది.కానీ గుజరాత్ ఎన్నికల వాగ్దానాలకు వచ్చేసరికి బిజెపి ని మించిపోయింది ఆప్. అందువల్లనే కాబోలు ప్రధాని తన ఎన్నికల ప్రసంగాలలో ఉచితాలకు వ్యతిరేకంగా మాట్లాడారు. ఆప్ ఇచ్చే ఉచితాలు ఆర్థికాభివృద్ధిని కుంటుపరుస్తాయని బిజెపి భావించినట్లయితే, ఆ విషయాన్ని ప్రజలకు చెప్పి...దానిని ఎన్నికల అంశంగా మార్చుకుని దేశ వ్యాప్తంగా జరిగే ఎన్నికల బరిలో తేల్చుకోవాలి. సుప్రీంకోర్టు కూడా తన పరిధిని అతిక్రమించి శాసనాలు చేయడంలో రాజకీయ నిర్ణయాలలో తలదూర్చకూడదు. ఉచితాల కన్నా దేశంలో ఎన్నికల ప్రక్రియను భ్రష్టుపట్టిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల వంటి తక్షణం తేలాల్సిన, ముఖ్యమైన, కీలకమైన అంశాలు అనేకం ఉన్నాయి. మొత్తం విషయమే గందరగోళంగా ఉంది.కేంద్ర ప్రభుత్వం, పేదలకు చేసే సామాజిక సంక్షేమ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తుందేమో! అశ్విన్ ఉపాధ్యాయ అనే బిజెపి నాయకుడు, రాజకీయ పార్టీలు ఎన్నికల్లో చేసే వాగ్దానాల గురించి ప్రస్తావించినప్పుడు, ఎం.జి.ఎన్.ఆర్.ఎన్.జి.ఏ ని ఉదాహరణగా చూపడం గమనించవలసిన అంశం.ఉచితాలు పేదలకు ఇవ్వాలా? ధనికులకు ఇవ్వాలా? అనేది మౌలికమైన ప్రశ్న. ధనికులకిచ్చే కార్పొరేట్ పన్ను రాయితీలను కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా సమర్థించుకుంటోంది? రెవెన్యూ లోటుతో ఈ రాయితీలు ఇవ్వడం లేదా? ధనికులు ప్రతి ఏటా రూ. లక్షల కోట్ల ప్రత్యక్ష పన్ను రాయితీలు పొందుతున్నారు. అవన్నీ బడ్జెట్ అనుబంధ పద్దులలో కనిపిస్తాయి. 2019లో నరేంద్ర మోడీ అమెరికా యాత్రకి వెళ్లే ముందు కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించి స్టాక్ మార్కెట్ మన్ననలు పొందింది. బహుశా ఈ పన్నుల కోత ట్రంప్‌ని ఆయన భజనపరులను మెప్పిస్తుందనే భావన అయి ఉండవచ్చు.

జిఎస్‌టి కింద విధించిన పన్నుల భారం కంటే... వినియోగ వస్తువులపై ప్రస్తుత జిఎస్‌టి రేట్లు 30-50 శాతం తక్కువగా ఉన్నాయి. ధనికులకిచ్చే ఇటువంటి ఉచితాలకు అంతే లేదు. ఆసక్తికరంగా, తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించిన ఇతర అంశాలతోపాటు, కార్పొరేట్ల రుణమాఫీ అంశాన్ని లేవనెత్తింది. మోడీ ప్రభుత్వం తమ మొదటి మూడేళ్ల పాలనలో... బ్యాంకులలో చెల్లించకుండా పేరుకుపోయిన అదానీ గ్రూపు అప్పులను రూ.75,000 కోట్లు మాఫీ చేసింది. ఎన్.డి.ఏ ప్రభుత్వం పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రూ. పది లక్షల కోట్ల కార్పొరేట్ పారు బకాయిలు రద్దు చేయబడ్డాయి. అందులో ఆస్తుల పునర్వ్యవస్థీకరణ కంపెనీలు రెండు లక్షల కోట్లు మాత్రమే రాబట్టుకోగలిగాయి. ఇవన్నీ ఉచితాలు కావా? కేవలం రైతులకు వర్తించే అప్పుల రద్దులే ఉచితాలా? పైగా ఇతర రంగాలకు కూడా విస్తరించాలని ఆలోచన వున్న భారీ ఎలక్ట్రానిక్ పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తి ఆధారిత ఇన్సెంటివ్ పథకం మాటేమిటి?ఆదాయాలు, సంపదలలో తీవ్రమైన అసమానతలు గల దేశాలలో భారతదేశం ఒకటి. పైనున్న 1 శాతం ధనిక వర్గం ఆధీనంలో ఉన్న జాతి సంపద భాగస్వామ్యం 1990లో 16.1 శాతం ఉండగా 2020లో 42.5 శాతానికి పెరిగింది. అదే సమయంలో 50 శాతం పేద ప్రజల భాగస్వామ్యం 8.8 శాతం నుండి 2.8 శాతానికి దిగజారింది. ఆదాయాల పంపిణీలో కూడా అసమానతలు పెరుగుతూనే ఉన్నాయి. పైనున్న 1 శాతం ధనికుల భాగస్వామ్యం 1990లో 10.4 శాతం నుంచి 2020కి 21.7 శాతానికి ఎగబాకింది. కింది 50 శాతం పేదల భాగస్వామ్యం అదే సమయంలో 22 శాతం నుంచి 14.7 శాతానికి దిగజారింది.ఈ విధంగా అసమానతలు అంతకంతకు పెరిగిపోతున్న కాలంలో పేదలకిచ్చే ఉచితాల గురించి ప్రధానమంత్రి మాట్లాడడం అనుచితంగా ఉంది. పేదలకు మద్దతునిచ్చే, వారికి అవసరమైన, సమర్థవంతమైన వ్యవస్థ ఉండాలని వాదించే ఆర్థికవేత్తల ఆలోచనలను కూడా ఈ సమయంలో పరిగణన లోకి తీసుకోవాల్సి వుంది

# ప్రజా ప్రత్యామ్నాయంతో ముందుకు

బిజెపి, ఆరెస్సెస్ హిందుత్వ కార్పొరేట్ విధానాలకు బలమైన ప్రత్యామ్నాయాన్ని ముందుకు తేవడం ద్వారా కేరళలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం దేశానికి ఓ కొత్త మార్గాన్ని చూపుతున్నది. లౌకికవాదం పట్ల తిరుగులేని నిబద్ధత, రాజ్యాంగం, ప్రజాస్వామ్య పరిరక్షణకు నికరంగా కట్టుబడి ఉంటూ నవ కేరళ నిర్మాణం దిశగా ముందుకు సాగుతున్నది. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక రంగాల్లో ప్రగతిశీల శక్తులకు కేంద్రంగా ఉన్నది. ఎన్డీయే పాలనలో ద్రవ్యోల్బణం కనివిని ఎరుగని స్థాయికి చేరుకోవడం, భారీగా రూపాయి పతనం, ప్రభుత్వ రంగ సంస్థల విధ్వంసం, తీవ్ర రూపం దాల్చుతున్న నిరుద్యోగంతో దేశం అథోగతి పాలవుతున్నది. దీనికి వ్యతిరేకంగా రైతులు, కార్మికులు, ఉద్యోగులు, అన్ని సెక్షన్ల ప్రజలు ఆందోళనకు దిగుతున్నారు. దీనికి తోడు ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్రం వివక్షత. ఒకదాని వెంట ఒకటి వరుసగా విరుచుకుపడిన విపత్తులు. ఇన్ని ప్రతికూల పరిస్థితుల మధ్య అటు ప్రజా సంక్షేమం, ఇటు రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది.

**అధిక ధరలు**

వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను ఎడాపెడా పెంచుకుంటూ పోతుండడంతో నిత్యావసర సరుకుల ధరలు చుక్కలను తాకుతున్నాయి. అసంఖ్యాక ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నది. గోరుచుట్టుపై రోకలిపోటులా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆహార వస్తువులపై జిఎస్టీని 5 శాతం పెంచింది. సామాన్యుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపే ఈ విషయంలో జోక్యం చేసుకోవాలని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారు. రాష్ట్రంలో రిటైల్ షాపుల్లో ఆహార వస్తువులపై జిఎస్టీ అమలు చేసేది లేదని తేల్చి చెప్పారు. పెట్రోలు ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు కేరళ ప్రభుత్వం అమ్మకపు పన్నును కొంతమేర తగ్గించుకుంది.

**రాష్ట్రాల హక్కులు**

కోవిడ్ సంక్షోభ సమయంలో రాష్ట్రాలకు దమ్మిడీ సాయం చేయకపోగా, సాంప్రదాయకంగా ఉన్న రాష్ట్రాల ఆదాయ వనరులను కొల్లగొడుతూ, వాటి హక్కులను హరించడాన్ని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం గట్టిగా వ్యతిరేకించింది. అప్పులపై కేంద్రానికి పరిమితి లేనప్పుడు రాష్ట్రాలకు పరిమితులు విధించడాన్ని ప్రశ్నించింది. రాష్ట్రాలకు జిఎస్టీ పరిహారం చెల్లించకుండా తాత్సారం చేస్తున్న కేంద్రాన్ని నిలదీస్తున్నది. రాష్ట్రాలకు జిఎస్టీ పరిహారం మరో అయిదేళ్ల పాటు పొడిగించాలని డిమాండ్ చేసింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలపై కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొలిపి రాజకీయంగా ఇబ్బంది పెట్టేందుకు కేంద్రం చేస్తున్న యత్నాలను, రాష్ట్రాల అధికారాల్లో కేంద్రం జోక్యాన్ని గట్టిగా ప్రతిఘటిస్తున్నది.




గవర్నర్లను బిజెపి రాజకీయ ఏజెంట్లుగా చేస్తూ, బిజెపి యేతర రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరత్వ పాల్జేసే కుట్రలకు వ్యతిరేకంగా పోరాడుతున్నది.

**ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించేందుకు యత్నిస్తుంటే, వాటిని ప్రభుత్వ రంగంలో కొనసాగించేలా చూసేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం కృషి చేస్తున్నది. తిరువనంతపురం విమానాశ్రయాన్ని అదాని పరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వేలం పెట్టినప్పుడు కార్పొరేట్ దిగ్గజాలతో పోటీ పడి ఆ విమానాశ్రయాన్ని కేరళ ప్రభుత్వం దక్కించుకుంది. అలాగే ట్రాంకోవర్‌లోని ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్ ప్లాంట్‌ను మూసి వేయాలని కేంద్రం నిర్ణయించినప్పుడు, రాష్ట్ర ప్రభుత్వం దానిని స్వాధీనం చేసుకుని తిరిగి తెరిపించింది. మొత్తంగా 42 ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించి, వాటిని లాభాల బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నది. సహకార బ్యాంకుల విషయంలో కేంద్రం ఇటువంటి విన్యాసమే చేసినప్పుడు వాటిని కాపాడుకునేందుకు చర్యలు చేపట్టింది.

**కోవిడ్ మహమ్మారిపై పోరు**

దేశంలోనే మొట్టమొదటి కరోనా కేసు నమోదయిన కేరళలో దానిని నియంత్రించేందుకు ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అనుసరించిన బహుముఖ వ్యూహం సర్వత్రా ప్రశంసలందుకుంది. ఉహాన్ నుంచి వచ్చిన విద్యార్థికి కోవిడ్ వచ్చినట్లు నిర్ధారణ కాగానే ఆ వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు, కోవిడ్ బాధితులను ఆదుకునేందుకు, ఆర్థిక వ్యవస్థను పునరుత్తేజపరిచేందుకు, ప్రజల సంక్షేమానికి నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించి పకడ్బందీగా అమలు చేయడం ద్వారా ప్రాణ నష్టాన్ని చాలా వరకు తగ్గించగలిగింది. నిఫా వైరస్, భారీ వరదలు ఒక దాని తరువాత ఒకటి చుట్టుముట్టినప్పుడు వాటిని దీటుగా ఎదుర్కొన్న అనుభవం కోవిడ్ మహమ్మారిపై పోరులో బాగా ఉపయోగపడింది. కోవిడ్ రెండో వేవ్ సమయంలో దేశంలో చాలా రాష్ట్రాలు ఆక్సిజన్ కొరత, బెడ్ల కొరత, వంటి సమస్యలతో సతమతమైనా, కేరళలో మాత్రం ఎక్కడా అటువంటి సమస్యే రాలేదు. గెస్ట్ వర్కర్స్ కోసం ప్రత్యేక క్యాంపులు నిర్వహించి వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తగా చూసుకుంది.

**విద్య, వైద్య రంగాలకు పెద్ద పీట**

విద్య, వైద్య రంగాల్లో కేరళ దేంలోనే అగ్రగామిగా నిలిచిందని నీతి ఆయోగ్‌తో సహా పలు సంస్థల సర్వేలు వెల్లడించాయి. ప్రజారోగ్య రంగంలో 82.8 పాయింట్ల స్కోరుతో కేరళ ఉత్తమ రాష్ట్రంగా నిలవగా, బిజెపి పాలిత యుపి 30.57 పాయింట్లతో అట్టడుగున ఉన్నది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల దగ్గర నుంచి మెడికల్ కాలేజి ఆసుపత్రుల వరకు ఆధునీకరించడం, తాలూకా, జిల్లా ఆసుపత్రుల్లో సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నది. తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు కేరళ ప్రత్యేకత.

విద్యారంగంపైన కేరళ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. నాణ్యమైన ప్రాథమిక, మాధ్యమిక, వృత్తి విద్యను అందించేందుకు అన్ని స్థాయిల్లో చర్యలు తీసుకుంది. డిజిటల్ విద్య, నాలెడ్జి పార్కుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థులకు రూ.900 కోట్లతో ఒక పథకం ప్రవేశపెట్టింది. క్లాస్ రూమ్‌లో అధునాతన మౌలిక సదుపాయాలను కల్పించడంతోబాటు టీచర్ పోస్టుల ఖాళీలను వెనువెంటనే భర్తీ చేస్తున్నది.

**వ్యవసాయ రంగం**

వ్యవసాయ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు అన్ని స్థాయిల్లోను ప్రజల భాగస్వామ్యాన్ని పెంచేందుకు పలు పథకాలను ప్రవేశపెట్టింది. తిండి గింజల కోసం ఇతర రాష్ట్రాలపై ఆధారపడే పరిస్థితి నుంచి బయటపడేందుకు 'అవర్ పాడీ అవర్ ఫుడ్' (మన వరి, మన ఆహారం) అన్న నినాదాన్ని తీసుకుంది. సమర్థవంతమైన మార్కెట్, రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ఓనమ్, విషు, రంజాన్, క్రిస్మస్ పండగల సందర్భంగా సంతలు నిర్వహించడం వంటివి చేపడుతున్నది. 3 లక్షల హెక్టార్లలో వరి పండించేందుకు ప్రణాళికలు రచించింది. గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ అభివృద్ధికి ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసింది. దేశంలోనే మొదటిసారి పేద రైతులు, వ్యవసాయ కార్మికులకు నెలకు రూ.1100 పింఛను స్కీమ్ ప్రారంభించింది. వ్యవసాయ ఉత్పాదకత పెంపు, ఉత్పత్తుల నిల్వ, విలువ జోడింపు కోసం వాల్యూ యాడెడ్ అగ్రికల్చర్ మిషన్‌ను ఏర్పాటు చేయాలని తాజాగా నిర్ణయించింది. పరిశ్రమల అభివృద్ధికి కేరళ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ఏర్పాటు చేసింది. మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టింది.

**ఆన్‌లైన్ టాక్సీ**

దేశంలోనే మొదటి సారి ఆన్‌లైన్ టాక్సీ (కేరళ సవారి) సర్వీస్‌ను ప్రారంభించింది. ప్రయాణీకులకు, టాక్సీ డ్రైవర్లకు ఇరువురికీ మేలు చేకూర్చేలా దీనిని రూపొందించింది. లేబర్ డిపార్టుమెంట్ సౌజన్యంతో మోటార్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ఈ ఆన్‌లైన్ టాక్సీలను నిర్వహిస్తున్నది. ప్రజాస్వామిక విలువల పరిరక్షణలో కేరళ మొదటి స్థానంలో ఉంది. 2021 సంవత్సరంలో అత్యధిక రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించిన ఉత్తమ రాష్ట్రంగా కేరళ నిలిచింది. ఆంధ్రప్రదేశ్, నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, ఢిల్లీ 10 రోజుల కన్నా తక్కువగా సమావేశమయ్యాయని పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రిసెర్చి నివేదిక తెలియజేసింది.

**ఆదివాసీలకు అండగా..**

ఆదివాసీలకు అండగా నిలవడంలో కేరళ ముందున్నది. భూమిలేని గిరిజనులెవరూ లేని రాష్ట్రంగా కేరళను నిలపాలని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం సంకల్పించింది. గిరిజనుల పునరావాసం, అభివృద్ధి మిషన్ (టిఆర్‌డిఎం) కింద ఎస్టీలు, ఇతర సాంప్రదాయ అటవీ నివాసుల (అటవీ హక్కుల చట్టం-2006) కింద గిరిజనులకు భూ హక్కు పత్రాలు అందజేసింది. కేరళలో 1.7 లక్షల కుటుంబాలకు సంబంధించి 4.84 లక్షల మంది గిరిజనులు ఉన్నారు. రాష్ట్ర జనాభాలో 1.45 శాతంగా ఉన్న వీరికి భూమి ఏకైక ప్రధాన ఆదాయ వనరు. గతేడాది 691 కుటుంబాలకు 56,847 ఎకరాల భూమి పంపిణీ చేసింది. అటవీ ఉత్పత్తులకు ఎంఎస్‌పి లభించేలా చేసింది. 3 లక్షల మందికి 'లైఫ్ హౌసింగ్' కింద ఇళ్లు నిర్మించి ఇచ్చింది.

**సిల్వర్ లైన్ ప్రాజెక్టు**

నవ కేరళ నిర్మాణంలో భాగంగా సిల్వర్ లైన్ ప్రాజెక్టును ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడితే దానిని అడ్డుకునేందుకు బిజెపి, కాంగ్రెస్ ఏకమయ్యాయి. ప్రభుత్వంపై బురద చల్లే కార్యక్రమానికి పూనుకున్నాయి. పార్లమెంటులో రైల్వేమంత్రి ఒక ప్రశ్నకు జవాబిస్తూ 'సిల్వర్ లైన్ ప్రాజెక్టు కేరళ ప్రభుత్వానిది మాత్రమే కాదు, ఇందులో రైల్వే శాఖకు 49 శాతం వాటా ఉంది.' అని చెప్పారు. మెట్రో మ్యాన్ ఇ. శ్రీధరన్ కూడా ఈ ప్రాజెక్టుకు పర్యావరణ పరంగా ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇది మంచి ప్రాజెక్టు అని చెప్పారు. కేరళ బిజెపి సంకుచిత రాజకీయ ప్రయోజనాల కోసం ఈ ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నది. కాంగ్రెస్ కూడా దానికి వంత పాడుతున్నది.

బిజెపి గుజరాత్ మోడల్ దేశాన్ని నాశనం చేసేదిగా ఉంటే, కేరళ మోడల్ దేశానికి దిక్సూచిగా ఉంది.

## అదే వర్షం...!

వేకువల్లే
వేయి కలలు వెలిగించుకుని
తూరుపు కాంతులు పూసుకుని
చూపులులు మార్చుకున్న రోజులు
కళ్లపై వాలుతున్నారు .

హాయిని గొలిపే ప్రపంచమంటే
కళ్ళలో వెలిగే దీపాలు
దారిచూపటం .
మనసున ఊగే భావాలు ఊరించటం
అలరించటం అంతే కదా ...

వర్షాల ఊయల్లో అలా ఊగిపోవటం
బంధాల్ని ముడిపెట్టుకోవటం కదూ...
ఇంతలా వెన్నెల ఆకాశాన్ని వొంచి
తల నిమురుతూంటేనూ...
లోలోపలజి
జ్ఞాపకాలు తడుముతుంటేనూ...
ఏదో వెన్నెల వాకిలి
వొలికి చిలికి నీ ప్రపంచాన్ని
తెరలు తీసి ప్రదర్శిస్తుంటేనూ

అదే వర్షం ....



నాపై వాలే చినుకుల్లో
నీ జ్ఞాపకాలు తడుపుతున్నాయి
వాస్తవానికి జ్ఞాపకానికి
ఒక తీయని ఊహా లోకంలో
కొత్త ప్రపంచాన్ని కళ్ళలో నిర్మిస్తాను

అర్థమౌతోందా
జీవితమంటే కన్నీళ్లే కాదు
కొన్ని కౌగిలించే జ్ఞాపకాలు కూడా!

**- గవిడి శ్రీనివాస్**

## కాదంటారా



డప్పు కొట్టికొట్టి
వేళ్ళు వాచి
అమ్మోరి జాతరకు
జనాన్ని పిలిచే గొంతు
గుడి గడప తొక్కలేక
విలవిల లాడే
వేదన చూడలేని
దైవమా దైవమేనా ?
గుండెల్లో వేదన చూడక
మానవత్వాన్ని
సమాధి చేసే
మతమూ ఒకమతమేనా
మతం పునాదుల మీద
పేకమేడ వంటి
అధికారం ఆశిస్తూ
పీకలు నులిమే
పాలకులూ ఒక పాలకులేనా...?
మానవత్వం
ప్రశ్నించే తత్వం
ఎదిరించే ధైర్యం
సమర శంఖాలైతెనే
భారతావని భవితవ్యం !

**గోలి మధు**
**చైతన్య సాహితీ వేదిక**
**9989186883**

## బొల్లా 40 కోట్లు దోచుకునే వాడే..: జీ.వీ ఆంజనేయులు



వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎమ్మెల్యే బొల్లా బుర్రకథలు మానుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన 40 కోట్ల రాయితీని దోచుకునే ప్రయత్నాన్ని నాటి సీఎం చంద్రబాబు నాయుడు, పత్తిపాటి పుల్లారావు, దూళిపాళ్ల నరేంద్రలు అడ్డుకున్నందుకు కక్ష కట్టిన బొల్లా బ్రహ్మనాయుడు నేడు అసెంబ్లీ సాక్షిగా అసత్య ఆరోపణలు చేయడం దుర్మార్గమని ఈ చర్యని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. టిడిపిలో చేరాలని చంద్రబాబు నాయుడు ఒక ఐఏఎస్ తన ఇంటికి పంపినట్లు చేస్తున్న ప్రచారం బూటకమని, 40 కోట్లు దోచుకునే బొల్లా బ్రహ్మనాయుడు ప్రయత్నం ఆగిపోయిందని అక్కస్తోనినాధారమైన ఆరోపణ చేస్తున్నారని అన్నారు. హెరిటేజ్ కంపెనీ తిరుమల కంటే ముందు వచ్చిన వాస్తవాన్ని తెలుసుకోవాలన్నారు. వేలుముడి బొల్లా బ్రహ్మనాయుడు కి ఏమి తెలియకుండా అసెంబ్లీ సాక్షిగా అసత్యాల పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. జగన్మోహన్ రెడ్డి మెప్పుకోసం బ్రహ్మనాయుడు చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని అన్నారు. నాడు చంద్రబాబు నాయుడు మీలా కుట్రపూరితంగా ఆలోచిస్తే తిరుమలా డైరీ 1800 కోట్లకు అమ్ముకునే వార అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పరిశ్రమలు ప్రోత్సహించడం వలన ప్రపంచ స్థాయి పారిశ్రామికవేత్తలే భేష్ అని కొనియాడినట్లు తెలిపారు. సొసైటీ పేరుతో నడుస్తున్న డైరీలను నిర్వీర్యం చేసి అమూల్ డైరీ కి అమ్ముడుపోయిన జగన్మోహన్ రెడ్డి రైతులకు ద్రోహం చేస్తుంటే ప్రశ్నించాల్సిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు నిరాధారమైన ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, బొచ్చు అంజిరెడ్డి దాసరి కోటేశ్వరరావు, వంకాయలపాటి పేరయ్య, రొద్ద వీరాంజనేయరెడ్డి, పాల్గొన్నారు.

## 24వ తేదీ సిపిఎం ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి:సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు




వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 24వ తేదీ సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జింఖానా గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం గురజాల బ్యాంక్ సెంటర్లో దేశ రక్షణ భేరి జాత గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నల్లధనం తీసుకొస్తామని ప్రతి వారి అకౌంట్లో 15 లక్షల వేస్తామని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, రైతులు ఆదాయం రెట్టింపు రెట్టింపు చేస్తామని, నమ్మ పలికి గద్దెనెక్కినటువంటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు, నేడు ప్రజాసంపదన మొత్తం కార్పొరేట్ల చేతుల్లో కట్ట పెడుతున్నారని విమర్శించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ఆర్టీసీ చార్జీలు తదితర పన్నుల పేరుతో ప్రజలపై భారాలు మోపుతుందని విమర్శించారు కావున ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 24వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు ప్రజానీకం చలో విజయవాడకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు వారి ప్రకటన

క్రైమ్ నెం: 81/2012 U/S: 420, 467, 468 r/ w 34 I P C సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ విజయవాడ C C No: 506/ 2015 మొదటి అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, విజయవాడ లో ముద్దాయి(A2) వజ్జ శ్రీనివాస మాధవరావు s/ oరామారావు వయసు 52 caste కమ్మ సాయి దివ్య అపార్ట్మెంట్ ప్రసాదంపాడు విజయవాడ అను వారిపై విజయవాడ మొదటి ఎసి ఎమ్ ఎమ్ వారు సదరు ముద్దాయి U/S 82 సి ఆర్ పి సి ప్రకారం ప్రకటన నేరస్తునిగా ప్రకటించడం అయినది సదరు ముద్దాయి ప్రకటించిన 30 రోజుల లోపు విజయవాడ సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పక్కన విజయవాడ మొదటి ఎసి ఎమ్ ఎమ్ కోర్టులో తనంతట తాను హాజరు కావలసిందిగా సదరు ముద్దాయిల గురించి సమాచారం తెలిసిన ఎడల సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ యస్ హెచ్ ఓ గారికి గాని కోర్టు తెలియచేయ వలసినదిగా తెలియజేయడమైనది.

**ఇట్లు**
**స్టేషన్ హౌస్ ఆఫీసర్ సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్**
**విజయవాడ**
**ఫోన్ నెంబర్ 0866 2573796, 9440627052**

# పెదనేమాలి పూరి గ్రామంలో చెత్త నగదు ఎక్కడ..?

## జిల్లా ఉన్నత అధికార్ల ఆదేశాలను పక్కన పెట్టిన స్థానిక ఎంపీడీఓ స్థానిక నాయకుడు అండతో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న కార్యదర్శి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: పల్నాడు జిల్లా రాజుపాలెం మండల పరిధిలో పెద నేమాలి పూరి దేవరంపాడు గ్రామాల పరిధిలో చెత్త వసూళ్లకు సంబంధించి ఇంటికి రోజుకి రెండు రూపాయలు చొప్పున స్థానిక మహిళా పోలీసుల సహకారంతో గ్రామ వాలంటీర్లు సుమారు రెండు లక్షల రూపాయలు వసూలు చేశారు. చెత్త నగదుకు సంబంధించి సదరు పెన్ పవర్ ప్రతినిధి మహిళా పోలీసులను వెల్ఫేర్ అసిస్టెంట్లను గ్రామ వాలంటీర్లను నగదు సంబంధించి క్షేత్రస్థాయిలో వివరణ తీసుకోవడం జరిగింది. సదరు వాలంటీర్ ఇచ్చిన సమాచారం మేరకు ఒక్కో వాలంటీరు ఒక్క పుస్తకం నుండి రెండు పుస్తకాలు వరకు వసూలు చేసినట్లుగా పేర్కొన్నారు. ఒక్క పుస్తకం అంటే సుమారు 3000 రూపాయలు అని అర్థం వస్తుంది. మొత్తం వాలంటీర్లు సుమారు 35 మంది ఉండగా ఒక్కొక్కరి పరిధిలో కలిపి మొత్తం లక్ష నుండి రెండు లక్షల రూపాయల వరకు వసూలు అయ్యాయి. ఈ నగదు కు సంబంధించిన పుస్తకాలు కానీ ఖర్చు కానీ ఏమిటి అని పల్నాడు జిల్లా జెసి సచివాలయం తనిఖీల్లో భాగంగా అడిగినప్పటికీ పూర్తి సమాచారం కావాలని స్తానిక ఎంపీడీవో కి తెలియజేయడం జరిగింది. కానీ ఇంతవరకు ఎంపీడీవో దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవడంపై లోగుట్టు పెరుముళ్ల కెరుక లా ఉంది. ప్రజా డబ్బులను ఇలా అప్పనంగా వసూలు చేసి ఏం చేశారని గ్రామస్తులు అడుగుతున్న వైనం. ఈ పూర్తి నగదు పై సర్పంచు కొర్రకూటి వెంకాయమ్మ ను వివరణ కోరగా గ్రామంలో చెత్త నిర్వహించే కార్మికులకు జీతాల కు 20 వేల రూపాయలను అధికారి ఇవ్వడం జరిగిందని మిగతా నగదు కు సంబంధించి తనకు ఎలాంటి సమాచారం తెలియదని తెలియజేశారు. ఈ నగదు పై పూర్తిస్థాయిలో విచారణ చేస్తామన్నారు. అలానే గ్రామంలో చెత్త నిర్వహణలో గ్రామ కార్యదర్శి విఫలమయ్యారని గ్రామస్తులు చెబుతున్నారు. జీతాలు కూడా సరిగ్గా ఇవ్వడని నాలుగు నెలలుగా ఇంకా జీతాలు ఇవ్వలేదని కార్మికులు పేర్కొన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పెద నేమాలి పూరి కోట నేమాలి పూరి దేవరంపాడు గ్రామాల్లాలో స్థానిక ఉండే ఓ నాయకుడు అండ చూసుకొని ఎలాంటి పనులు నిర్వహించకుండా ఇలా నగదును వసూలు చేస్తూ ఆ నగదు లెక్కలు చెప్పకుండా ప్రవర్తించడంపై ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మొన్న జరిగిన బదిలీలలో సదర్ కార్యదర్శి కోట నేమాలి పూరి నుండి రాజుపాలెం కు వెళ్లి ఒక్క నెల మాత్రమే అక్కడ పనులు నిర్వహించి మరలా తిరిగి కోట నెమలిపురి కి కార్యదర్శి గా రావడం జరిగింది. అంటే ఇక్కడ కార్యదర్శికి స్థానిక బలం ఎంత ఉందో చెప్పగానే చెప్పవచ్చు. లెక్కలు చెప్పటం కానీ నగదు వసూలు చేయడం గానీ అంతా తానిష్ఠంగా ప్రవర్తిస్తూ ఉండడంపై సదరు గ్రామస్తులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మూడు గ్రామాలపై అవినీతి జరిగిందని గ్రామస్తులు వాపోతున్నారు.

ఏది ఏమైనా సదరు కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక ఎంపీడీవో స్పందిస్తారని కోరుకుందాం. కోవిడ్ సమయం లో అలానే గ్రామాలలో నిర్వహించే పనుల్లో కూడా చాలా వ్యత్యా సాలు ఉన్నాయి అని గ్రామస్థులు పేర్కొన్నారు.

## ఈ నెల 21న జిల్లాలో డివార్మింగ్ డే నిర్వహించాలి: కలెక్టర్



మచిలీపట్నం కలెక్టరేట్ :19 సెప్టెంబర్ ప్రజాపాలన:స్పందనలో వచ్చిన అర్జీలు పరిష్కరించి సంబంధిత ఫోటోలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందనలో కలెక్టర్ పాల్గొని ప్రజలనుండి అర్జీలు స్వీకరించారు. స్పందనలో వచ్చిన అర్జీలు పరిష్కరించడంతో పాటుసంబంధిత ఫోటోలు తప్పని సరిగా అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఫోటోలు అప్లోడ్ పెండింగ్, గడువు దాటిన అర్జీలు అధికారుల వారీగా కలెక్టర్సమీక్షించారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి స్పందన అర్జీల పై సమీక్షిస్తున్నారని, అధికారులు తక్షణం స్పందించి స్పందన అర్జీలు ఫోటోల అప్లోడ్జీ రో చేయలన్నారు. స్పందించని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీచేయలన్నారు. మీ సేవ ద్వారా అందించే ప్రభుత్వ సేవలకు సంబంధించి గడువుదాటినవి సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ నెల 21న నిర్వహించి డివార్మింగ్ డే పోస్టర్లు, కరపత్రాలు విడుదలఈ నెల 21వ తేదీన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్ర మాన్నిపురస్కరించుకుని స్పందనలో పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. దీనిపై సమగ్రఅవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఎడాది వయస్సు పైబడిన వారందరికిఆల్బెండజోల్ మాత్రలు ఉచితంగా అందిస్తారని, జిల్లాలో అంగన్వాడి కేంద్రాలు,పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలు ఉచితంగా ఇవ్వడంజరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లాలో 3.50 లక్షల మందిని డివార్మింగ్ మాత్రలుఇవ్వాలని గుర్తించినట్లు తెలిపారు. రక్తహీనత, పోషకాలలో పం, ఆకలి మందగించడంవంటి వాటి నివారణకు ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు స్పందనలో పాల్గొని రీ ఓపెన్ కేసుల పరిష్కారంపైసమీక్షించారు. స్పందన అర్జీలుః

జిల్లాలో ఫ్లెక్సీల నిషేదం పటిష్టంగా అమలుకు చర్యలు తీసుకోవాలనిపర్యావరణాన్ని కాపాడాలని స్వచ్ఛ చల్లపల్లి కార్యకర్తలు సజ్జ ప్రసాద్ తదితరులుస్పందనలో కలెక్టర్ను కలిసి అర్జీ సమర్పించారు. గన్నవరం మండలం టెంపల్లి గ్రామంలో ఆర్ డబ్ల్యూఎస్ ద్వారా పైపు లైను,డ్రైనేజి పనులు వెంటనే పూర్తి చేయాలని చనిపోయిన వారికి ప్రభుత్వ ఆర్థిక సాయంచేయాలని గన్నవరం జడ్పిటిసి అన్నవరపు ఎలిజిబెత్ రాణి స్పందనలో అర్జీసమర్పించారు. ఉంగుటూరు లో ఆర్ ఎస్ 122/3 నందు అర్జీదారుకు గల 2 ఎకరాల పొలముప్రక్కన జడ్పి స్కూలు ప్రహరీ నిర్మించుట వలన పొలానికి దారి సాగునీటి బోదెకోల్పోయానని, న్యాయం చేయాలని కోరుతూ మరడ కృష్ణప్రసాద్ స్పందనలో అర్జీఇచ్చారు. నందివాడకు చెందిన తోట లక్ష్మీ శ్రీనివాస్ %అవ% తాతగారి ద్వారాసంక్రమించిన భూమి అర్జీదారు పేరున అడంగల్లో నమోదు చేయించాలనికోరుతూ అర్జీ దాఖలు చేశారు. ఈ సమావేశంలో ముడా విసి బి. నారాయణరెడ్డి, ఆర్ డివో ఐ.కిషోర్, డిఎంఅండ్ హెచ్ .డా. గీతాబాయి, డ్వామా పిడి జి.వి. సూర్యనారాయణ, డిఇవో త హెరా సుల్తానా, డిఆర్డిఎ పి.డి పిఎస్ఆర్. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తమా నిర్వహణలో ఇన్‌హేలర్స్ ప్రభావవంతమైనవని, సురక్షితమైనవి

గుంటూరు,ప్రజాపాలన ప్రతినిధి : సిప్ల తన రోగుల అవగాహనా ప్రచార తాజా ఫేస్ ప్రారంభించింది. బేరోగ్ జిందగి, ఆస్తమా గురించి, ఆస్తమాతో బాధపడుతున్న వ్యక్తులకు ఇన్‌హేలర్స్ ప్రభావవంతమైన మరియు సురక్షితమైన చికిత్సా విధానమని అవగాహన పెంచడంపై దాని ప్రయాసలలో ఒక భాగం. ఈ ప్రచారం విద్య, అపోహలను పరిష్కరించడం, రోగులు, వైద్యుల మధ్యన కమ్యూనికేషన్ పెంచడం ద్వారా చికిత్స కొరకు ఇన్‌హేలర్స్ వాడుక అవగాహనను మెరుగుపరచాలని ప్రయత్నిస్తోంది. విజయవాడకు చెందిన కన్సల్టెంట్ పల్మనాలజిస్ట్ డాక్టర్ జి. గోపికృష్ణ మాట్లాడుతూ "ఆస్తమాతో బాధపడే రోగులు వ్యాధిని నియంత్రించుకోవడం, మంచి నాణ్యమైన జీవితాన్ని గడపడానికి సహాయపడేందుకు ఇన్‌హేలర్స్, ఇన్‌హెలేషన్ థెరపి వైద్యపరంగా ఇవ్వబడినది సురక్షితమైన చికిత్స. ఊపిరితిత్తులకు నేరుగా మందును పంపిణీ చేయడంలో ఇన్‌హేలర్స్ సాయపడతాయి, ఇది ఇక్కడ ఆస్తమా లక్షణాలను నివారించడానికి, ఉపశమనం ఇవ్వడానికి, మరియు ఫ్లేర్-అప్స్‌ని తగ్గించి నియంత్రించడానికి పని చేస్తుంది. అయినప్పటికినీ, మన సమాజంలో ఇన్‌హేలర్స్ చికిత్సగా అత్యధికంగా అపనిందకి గురైయింది దీనివల్ల ఆస్తమా రోగులు ప్రొఫెషనల్ సహాయం తీసుకునేందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇంకా, ఆస్తమా, దాని లక్షణాలు, చికిత్స వైపున అవగాహనా లోపం వ్యాధి భారాన్ని తగ్గించడానికి సహాయం చేయడం కొరకు వైద్యులకు సవాలుగా జోడించబడ్డాయి"అని వివరించారు.

## రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ విద్యార్థులు ఎంపిక



కారంపూడి... సెప్టెంబర్19...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లా ఖో ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నరసరావుపేట లోని శంకర భారతి పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జరిగిన 14 సంవత్సరాల లోపు గుంటూరు జిల్లా బాల బాలికల ఖో ఖో జిల్లా జట్ల ఎంపిక లు జరిగాయిబ్ ఇందులో భాగంగా స్థానిక కారంపూడి బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన 9 వ తరగతి చదువుతున్న సింగంశెట్టి మనోజ్, సొంగా అనూష,చందారపు కామాక్షి, ఆలేటి సాహితి , 8 వ తరగతి చదువుతున్న షేక్ మహమ్మద్ అశ్రఫ్ వలి, సయ్యద్ శాన్వాజ్ , 7వ తరగతి చదువుతున్న ఆళ్ల శ్రీనివాస్, పెల్లూరి ఎసమ్మ లు ఉమ్మడి గుంటూరు జిల్లా జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాకసిరి వెంకటేశ్వర్లుతెలిపారు. సోమవారం పాఠశాల లో విద్యార్థులు కు జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు బి. ప్రసాద్ ,అరుణ,మల్లీశ్వరి,జె.వి.డి నాయక్ ,కొండా ప్రసాద్,భాను ప్రకాశ్, హైమావతి, రాజేశ్వరి, పద్మ,కొత్యానాయక్,దిలీప్,వెంకట్రావు, సువర్ణ రాజు,శ్రీజ,నరసింహారావు,బి వెంకటేష్,గృహేంద్ర,శైలజా గార్లు విద్యార్థులు ను అభినందించారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 26 నుండి 28 వరకు శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం లో జరుగు అంతర జిల్లాల ఖో ఖో పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య, శ్రీనివాసరావు లు తెలిపారు.

## రైతుల పాదయాత్రను విజయవంతం చేయండి: కొనకళ్ళ నారాయణరావు



మచిలీపట్నం టౌన్ :19 సెప్టెంబర్ ప్రజాపాలన: కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ కొనకల నారాయణరావు నివాసం వద్ద సోమవారం కృష్ణాజిల్లాలో ఉన్నటువంటి పార్లమెంట్ అనుమతి కమిటీ అధ్యక్షులందరూ హాజరవ్వటం జరిగిందింది. ఈ కార్యక్రమంలో కొనకల నారాయణరావు మాట్లాడుతూ నవ్యాంధ్ర రాజధాని కోసం 33 వేల ఎకరాలను తృణప్రాయంగా ఇచ్చినటువంటి త్యాగమూర్తులకు ఘనంగా స్వాగతం తెలియజేపటం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు అలాగే మచిలీపట్నం పార్లమెంటు పరిధిలో గల పార్లమెంట్ అనుబంధ కమిటీల అధ్యక్షులు అందరూ ప్రతి నియోజకవర్గంలో రైతుల పాదయాత్రలో పాల్గొని మచిలీపట్నం పార్లమెంటు తరఫున వారికి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని ఆయన అన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖో,ఖో జట్టుకు ఎంపికైన గీతమ్స్ స్కూల్ విద్యార్థులు



వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):జిల్లా ఖో ,ఖో జట్టుకు ఎంపికైన గీతమ్స్ విద్యార్థులు ఈ నెల 18న నరసరావుపేట లోని శంకర భారతి పురం పాఠశాలలో జరిగిన సబ్ జూనియర్ బాల బాలికల జిల్లాస్థాయి సెలక్షన్స్ లో గీతమ్స్ విద్యార్థులు యస్. ప్రమోద్ (8 వ తరగతి ) ,వి. మణికంఠ (9వ తరగతి) లు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులు ఈనెల 26 నుండి 28 వరకు శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురంలో జరుగు 32వ సబ్ జూనియర్ బాల బాలికల అంతర్ జిల్లాల ఖో ,ఖో పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి , ప్రిన్సిపల్ ఎం. కృష్ణవేణి , వ్యాయోమాపాధ్యాయులు డి. అశోక్, బి.భాను ప్రకాష్ , జి. శ్యామ్ సాయి ,యస్.కే. మెహర్నూష , ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అభినందించారు.

## ఆకలైన వారికి కడుపునిండా భోజనం పెట్టిన క్రీస్తు రక్షణ ఫౌండేషన్ అధినేత జంగా కృష్ణ



వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి):క్రీస్తు రక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నం పరబ్రహ్మ ఆకలైన వారికి కడుపునిండా భోజనం పెట్టిన వారే నిజమైన మనస్సు కలిగిన వారు అని శ్రీశైలం రోడ్డు నందు పసుపులేటి వాగు దగ్గర జీవిస్తున్న ప్రజలు నిరుపేద జీవితం గడుపుతున్న వారు ఆకలి బాధల గురించి మాకు తెలుసు అని మాట్లాడారు. అయితే క్రీస్తు రక్షణ ఫౌండేషన్ అధినేత జంగా కృష్ణ ఆకలితో ఉన్నవారికి కడుపునిండా భోజనం పెట్టాలని ఆయన ఆలోచనకు చేతులెత్తి నమస్కారం చేస్తున్నాము అని అన్నారు. చిన్నలు పెద్దలు మాట్లాడుతూ మాకు భోజనం పెరుగు మజ్జిగ వస్త్రాలు మాకు సహాయం చేశాడని ఈలాంటి దాతలను దేవుడు చూస్తాడని మేము భావిస్తున్నాము అని అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు మాట్లాడుతున్నారు కార్యక్రమంలో వెంకయ్య కృష్ణ మరి కొంతమంది కార్యక్రమం లో పాల్గొన్నారు.

# డీఎస్సీ 2003 ఉపాధ్యాయుల దీనగాథ

**అన్ని అర్హతలు ఉన్నా అందని పాత పెన్షన్. 7,000 మందికి పైగా ఉపాధ్యాయుల జీవితాలలో టెన్షన్.అన్నింట నష్టపోతున్న వైనం, ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకోని అధికార యంత్రాంగం. కరుణించని ప్రభుత్వం. ప్రభుత్వ తప్పిదాలతో చేజారిన పెన్షన్, సర్వీస్ లోను రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు నష్టం. అవగాహన లేని ఉపాధ్యాయ సంఘాలకు ఇందులో భాగస్వామ్యం. 17 సంవత్సరాలుగా నష్టాన్ని చవిచూస్తున్న 2003 డిఎస్సి ఉపాధ్యాయులు.**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2003 వ సంవత్సరంలో ఉపాధ్యాయ నియామకాల కోసం డీఎస్సీ 2003 పేరుతో 16 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడింది 2004వ సంవత్సరం ఏప్రిల్ 4 5 6 తేదీలలో వీరికి రాత పరీక్షలు నిర్వహించి సంవత్సరం జూన్ నెలలో పరీక్షా ఫలితాలను ప్రకటించారు వెంటనే నియామకాలు చేపట్టడానికి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ పరిస్థితుల్లో డీఎస్సీ 2003 నియామకాలు చేపట్టినట్లయితే తమ సీనియారిటీకి ఇబ్బంది కలుగుతుందని కామన్ సర్వీస్ రూల్స్ వచ్చేవరకు నియామకాలు చేపట్టరాదని బదిలీలు ప్రమోషన్లు తర్వాతే డీఎస్సీ 2003 నియామకాలు చేయాలంటూ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి పేరుతో ఉన్న ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ప్రభుత్వమీధ ఒత్తిడి తీసుకొని వచ్చారు దీంతో నియామకాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. మరలా నియామకాలను చేపట్టాలని 2003 ఉపాధ్యాయులు ఎమర్జింగ్ టీచర్స్ అసోసియేషన్ పేరుతో ఒక సంఘంగా ఏర్పడి ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు చేసిన మీదట 2005 నవంబర్లో జీవో 101 ప్రకారం ఉద్యోగాలను భర్తీ చేయడం జరిగింది. ఈలోగా 2004 సెప్టెంబర్ ఒకటో తారీకు నుంచి అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దారుణమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం విధానాన్ని అమల్లోకి తెచ్చింది. దీంతో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు పాత పెన్షన్ కోల్పోవాల్సి వచ్చింది అయితే అప్పట్లో ప్రభుత్వం డీఎస్సీ 2003 వారికి కాంట్రిబ్యూటరీ పెన్షన్ వర్తించదని పాత పెన్షన్ ఇస్తామని చెప్పి తరువాత మోసం చేసింది. దీనితో అప్పటి నుంచి 2003 ఉపాధ్యాయులు పాత పెన్షన్ కోసం అనేక దఫాలుగా అనేక పోరాటాలని చేస్తూ వచ్చారు పాత పెన్షన్ సాధించాలని ఉద్దేశంతో డీఎస్సీ 2003 ఉపాధ్యాయులు అందరూ డిఎస్సీ 2003 టీచర్స్ ఫోరమ్ పేరుతో ఒక సంఘంగా ఏర్పడి పాత పెన్షన్ కోసం పోరాటం సాగించారు. వీరి అభ్యర్థన మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు 115 మెమో పేరుతో, డీఎస్సీ 2003 వారు పాత పెన్షన్ కి అర్హులని ప్రభుత్వమే ఒక నిర్ణయం తీసుకోవాలని చెప్పింది. కానీ ప్రభుత్వం సాచివేత ధోరణి అనుసరించి ఎటువంటి నిర్ణయాన్ని వెలువరించలేదు. ఇదే విధమైన పరిస్థితులు ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులైన సెంట్రల్ రిజర్వ్ పోలీస్ వారు తమకు పాత పెన్షన్ ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టు నందు కేసు వేసి విజయం సాధించారు మొదట్లో నిరాకరించిన కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తేదీ 17/02/2019న మెమో 57 ఇస్తూ కేంద్రంలో అర్హత ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ పాత పెన్షన్ మంజూరు చేసింది. దీంతో కేంద్ర ప్రభుత్వంలో ఉన్న వేలాది మంది ఉద్యోగులు పాత పెన్షన్ లోకి రావడం జరిగింది. వారు అప్పటివరకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ కింద కట్టిన సొమ్మును త్రిప్పి ఉద్యోగుల యొక్క భవిష్యనిధి ఖాతాలలో కేంద్ర ప్రభుత్వం జమ చేసింది. ఇదే విధంగా ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా చేయాలని కేంద్రం సూచన చేస్తూ రాష్ట్రాలకు లేఖలు కూడా రాసింది. దీంతో గోవా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అక్కడ ఉద్యోగులకు పాత పెన్షన్ మంజూరు చేసింది, కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీములు రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరిస్తామని (ప్రస్తుత ముఖ్యమంత్రి) అనేక పర్యాయాలు ప్రకటించి చివరగా అవగాహన లేకపోవడం వల్లనే తాము అలా చెప్పామని పాత పెన్షన్ పునరుద్ధరించలేమంటూ చేతులెత్తేసింది. అయినా చట్టబద్ధంగా అర్హత ఉన్న 7000 మందికి పైగా ఉన్న ఉపాధ్యాయులకు అలాగే ఇదే రకమైన పరిస్థితులు ఉన్న 1800 మంది పైగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్ లకు 400 మంది పైగా ఉన్న గ్రూప్ టూ ఉద్యోగులకు పాత పెన్షన్ ని పునరుద్ధరించవలసిన ఆవశ్యకత ఉంది. కానీ ఇప్పటికీ ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని తెలియజేయకుండా పాత పెన్షన్ పునరుద్ధరించకుండా సమాచారాన్ని సేకరిస్తున్నాం అనే సాకుతో కాలం గడుపుతూ ఉంది. తమకు చట్టబద్ధంగా రావలసిన పెన్షన్ వెంటనే పునరుద్ధరించాలని ఉపాధ్యాయ పోలీస్ తదితర ఉద్యోగులు ముక్తకంఠంతో కోరుతున్నారు



**మోపిదేవి శివశంకరరావు**
**డీఎస్సీ 2003 టీచర్స్ ఫోరమ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు**

## ఆపన్నులకు సహాయ కార్యక్రమాలు అందించడంలో ఆర్కే ఫౌండేషన్ చేస్తున్న సేవలు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి సెప్టెంబర్ 19: అభినందనీయమని వెటర్నరీ శాఖ ఏడి డాక్టర్ ఎంఎస్ వి దివాకర్ కొనియాడారు.గుడివాడ స్థానిక 35వ వార్డులోని జీవన్ పబ్లిక్ స్కూల్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద మహిళలకు వైద్య చికిత్స నిమిత్తం ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందచేసి,నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సమాజ శ్రేయస్సుకు ఆర్కే ఫౌండేషన్ చేస్తున్న సేవలు ఎనలేనివని ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ ఎంఎస్వి దివాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ కొల్లాబత్తుల రామకృష్ణ, కార్యదర్శి కొల్లాబత్తుల శ్యాం కుమార్ , యాదవ సేవా సంఘం అధ్యక్షులు పుట్టి హరికుమార్, బొగ్గవరపు తిరుపతయ్య, దండమూడి సీతారామస్వామి, మట్ట రాజా, తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన ఉంగరాల రాములు హౌస్ అరెస్ట్ తగదు



గోకవరం సెప్టెంబరు 19 ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు విభాగం తెలిపి వేరకు మండలంలో రైతు యొక్క ఇబ్బందులు మరియు రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా రాష్ట్ర అసెంబ్లీ ముట్టడిలో పాల్గొన్న నిమిత్తం వెళుతున్న తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం రంప ఎర్రం పాలెం టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఉంగరాల రాము పోలీసులు గృహనిర్బంధం చేశారు. రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు అనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి అనేకసార్లు చేరవేసిన ఉపయోగం లేదని ఈ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి నేటి వరకు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా ప్రభుత్వానికి ఏమాత్రం వంత పట్టడం లేదని రైతే రాష్ట్రానికి వెన్నుముకని విషయాన్ని మర్చిపోతున్న ప్రభుత్వం అని ఉంగరాల రాములు అన్నారు

## జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సర్పంచులు ఆందోళన



అమలాపురం(ప్రజాపాలన) :మా నిధులు మాకు ఇప్పించండి బాబోఅంటూ అమలాపురం కలెక్టరేట్ వద్ద కార్యాలయం ఎదుట సర్పంచ్ లు ఆందోళన చేపట్టారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు జిల్లా సర్పంచ్ లు చేతిలెత్తి వేడుకున్నారు.పూర్తి వివరాల్లోకి వెళితే 14,15 ఆర్థిక సంఘం నిధులు తక్షణం



పంచాయతీలకు ఇవ్వాలని సోమవారం స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతిపత్రం అందజేశారు.గ్రామ పంచాయితీలలో నిధులు లేక గ్రామాల్లో ఏపనులూ చేయలేక పోతున్నామని ప్రజలకు సమాధానం చెపలేక గ్రామాల్లో తిరగలేకపోతున్నామంటూ కలెక్టర్ వద్ద ఆవేదన వ్యక్తం చేసారు.కనీసంగ్రామాల్లో వీధిలైట్లు,శానిటేషన్ కూ చేయలేని పరిస్థితి తమకు నెలకొందని తక్షణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 14,15 ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు జమ చేయాలని ఆందోళన చేపట్టి వేడుకున్నారు.సర్పంచ్ నిధులు మాకు తెలిసిన అప్పటినుండి ఎప్పుడు కూడా సర్పంచ్ నిధులు స్వాహా చేసిన తరుణం లేదని కానీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన దగ్గర నుండి నిధులు స్వాహా తో పాటు సర్పంచ్ లు విలువ లేకుండా పోయిందని,మొత్తం అంత సచివాలయం,గ్రామ వలాంటిరీలు ద్వారా నే జరుగుతున్నాయని,సర్పంచ్ కి సచివాలయం సిబ్బంది, గ్రామ వలాంటిరీలు ను అనుసంధానం లో పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ లు వేడుకున్నారు.తాము పెళ్ళిలుకి వెళ్లి ఫోటోలు తీసుకోవడం తప్ప ఇంకా పంచాయతీ సర్పంచ్ తో ఎటువంటి ప్రజలు పని లేకుండా పోయిందని, ప్రజలు తమపై ఎంతో నమ్మకంతో మమ్మల్ని గెలిపిస్తే తమ గ్రామానికి కనీస అభివృద్ధి చేయలేకపోతున్నామని ప్రజలు కి కనీసం మొఖం చూపించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనాసియం జగన్మోహన్ రెడ్డి పంచాయతీలకు నిధులు మంజూరు చేయాలని, నిధులు మంజూరు చేయకపోతే నిరాహారదీక్షలకు దిగడానికి వెనుకాడబోమని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు..ఈనిరసన కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

## జింకన గ్రౌండ్స్ లో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయండి



వినుకొండ సెప్టెంబర్ 19 (ప్రజాపాలన ప్రతినిధి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 24వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో విజయవాడలో జింకన గ్రౌండ్స్ లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ పల్నాడు జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమంతు రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా సోమవారం నూజెండ్ల గ్రామంలో గల బస్టాండ్ సెంటర్ నందు దేశ రక్షణ బేరి గోడపత్రికలను ఆవిష్కరించడం జరిగింది అనంతరం హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు నల్లధనం తీసుకొస్తామని ప్రతి వారి అకౌంట్లో 15 లక్షలు ఇస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని రైతులు ఆదాయం రెట్టింపు చేస్తామని నమ్మవలకి గద్దెనెక్కినటువంటి కేంద్ర ప్రభుత్వ పెద్దలు నేడు ప్రజాసంపదన మొత్తం కార్పొరేట్ల చేతుల్లో కట్టబెడుతున్నారని విమర్శించారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు ఆర్టీసీ చార్జీలు తదితర పన్నుల పేరుతో ప్రజలపై భాగాలు మోపుతుందని తెలిపారు కావున ఈ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 24వ తేదీన జరిగే భారీ బహిరంగ సభను ప్రజానీకం చలో విజయవాడకు రావాలని పిలుపునిచ్చారు ఈ బహిరంగ సభలో సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సభ్యులు జి సీతారామయ్య, సత్యనారాయణ పాలపోగు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలో 300 మంది సచివాలయ వాలంటీర్లను ఆపద మిత్రులుగా గుర్తింపు




బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్. 19:బాపట్ల జిల్లాలో సముద్రతీర ప్రాంతం అధికంగా ఉంది. దీనితో పాటుగా లోతట్టు ప్రాంతాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో ఏవైనా పర్యావరణ వైపరీత్యాలు సంభవించినప్పుడు ఆపదమిత్రల సేవలు వినియోగించుకుంటాం తొలివిడతగా 53 మందికి శిక్షణ ఇస్తున్నాంఒక్కొక్క గ్రూపుకు 12 రోజుల చొప్పున శిక్షణ వుంటుంది. బాపట్ల జిల్లా కలెక్టర్ కె.విజయ కృష్ణన్ తెలియపరిచారు

## రోజు రోజుకి అద్వాన స్థితికి చేరుతున్న బాపట్ల జిల్లా ఏరియా వైద్యశాల



బాపట్ల జిల్లా ప్రజాపాలన సెప్టెంబర్ 19: బాపట్లఏరియా ఆసుపత్రిలో పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీ.వైద్యం చేసేందుకు అందుబాటులో లేని వైద్యులు.గుంటూరు తీసుకువెళ్లాలని హుకం జారీ చేసిన నర్సులు.ఫోన్లు కు స్పందించని వైద్యశాల సూపర్ డెంట్.డ్యూటీ డాక్టర్ కూడా లేని వైనం.జిల్లా అధికారులకు విషయాన్ని తెలిపి నొప్పులతో అల్లాడుతున్న గర్భిణికి వైద్యం అందించాలని కోరాడానికి ప్రయత్నించగా వారు కూడా అందుబాటులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నా గర్భిణీ బంధువులు. పట్టించుకోని అధికారులు. కనీసం ఇకనైన స్పందించాలని కోరుకుంటున్నాము.

## బెరాక సంస్థ కిరణ్ పాల్ సేవలు అభినదనీయం...




మచిలీపట్నం టౌన్ :19 సెప్టెంబర్ ప్రజాపాలన: బెరాక సంస్థ మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్రప్రదేశ్ మరియు ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ వారితో అవగాహన ఒప్పందం లో భాగంగా సోమవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా నాయకత్వంలో జిల్లా చైర్మన్ డాక్టర్ తోట ఎస్ఎస్ బాలాజీ అధ్యక్షతన జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై మచిలీపట్నం పెడన రోడ్డు లోని హర్ష కాలేజీ వెనకనున్న బెరాకా సంస్థ అధినేత కిరణ్ పాల్ సత్య భారతి చైల్డ్ కేర్ హెూమ్ లో నేడు ఐ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభించి 80 మంది బాలురకు కంటి పరీక్షలు చేశారు పరీక్షానంతరం అవసరమైన వారికి కళ్లజోళ్లు తరువాత అంద చేస్తామని తెలియబరిచారు ఈ కార్యక్రమంలో బెరాక సంస్థ అధినేత కిరణ్ పాల్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి కొండపల్లి రాం బాలాజీ, సెక్రటరీ భవిరి శంకర్ నాథ్, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ నుండి నేత్ర నిపుణులు డాక్టర్ భవాని, శశిరేఖలు హాజరై బాలలందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెరాకా సంస్థ అధినేత కిరణ్ పాల్ డిఆర్ఓ ద్వారా 18మందికి విద్యా, వైద్య సేవల కొరకు 3లక్షల 6వేలు ఆర్థిక సాయం అందజేశారు. కిరణ్ పాల్ సేవలను ఆర్డీవో మరియు రెడ్ క్రాస్ చైర్మన్ లు అభినందించారు.

## వైసీపీ ప్రభుత్వ పరిపాలనలో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు




మచిలీపట్నం టౌన్:19 సెప్టెంబర్ ప్రజాపాలన: వైసీపీ పాలకుల పరిపాలనలో సామాన్యులు ధైర్యంగా బ్రతికే పరిస్థితి లేదు... మచిలీపట్నం పార్లమె1ంట్ తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, టీడిపి మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్.పామర్రు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వర్ల కుమార్ రాజా గత మూడు రోజుల నుండి చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, టీడిపి తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు సోషల్ మీడియా కోఆర్డినేటర్, పామర్తి లక్ష్మణ్, టీడిపి నాయకులు, ఈమని రామాంజనేయులు, గోపు స్వామి, సోమవారం వర్ల కుమార్ రాజాను దీక్షా శిబిరంలో కలిసి సంఘీభావం తెలియజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంట్ అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ,టీడిపి మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణికుమార్ లు మీడియాతో మాట్లాడుతూ. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు జరిగిన అన్యాయంపై వర్ల కుమార్ రాజా మూడు రోజులుగా నిరసన దీక్ష చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు.వైసీపీ పాలకులు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై పెట్టే అక్రమ కేసులకు తగిన మూల్యం త్వరలోనే చెల్లించుకుంటారని హెచ్చరించారు.రాష్ట్ర ప్రజానీకంపై వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్, ఆర్టీసీ, నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు చెత్త పన్ను, ఇంటి పన్నులు పెంచడం వంటి వాటితో ప్రజల ఆర్థిక స్థితిగతులపై పాలకులు మోయలేని భారం వేస్తున్నారని మండిపడ్డారు.సంక్షేమం అంటూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ పాలకులు బూటకపు పాలన సాగిస్తూ ప్రజలపై పన్నుల రూపంతో ఏడాదికి ప్రతి కుటుంబం నుంచి లక్ష రూపాయలు పైన దోచుకుంటున్నారని ఆరోపించారు.

# ప్రజల మెచ్చుకునే ప్రభుత్వమే జగనన్న పాలన: దేవినేని అవినాష్



ఎన్టీఆర్ జిల్లా ప్రజాపాలన ప్రతినిధి: విజయవాడ తూర్పు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ దేవినేని అవినాష్ పేర్కొన్నారు.సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 19వ డివిజన్ లో పర్యటించిన అవినాష్ ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న సంక్షేమ లబ్ధి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాతనే అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు అవుతున్నాయని,గత తెలుగుదేశం ప్రభుత్వం లో అయితే అవ్వతాతలు ఓపిక లేకున్నా సరే కార్యాలయాల చుట్టూ తిరిగితే గాని పెన్షన్లు గాని,సంక్షేమ పథకాలు గాని అందే పరిస్థితి లేదని విమర్శించారు.ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ఆరోపణలను అభివృద్ధి తోనే ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ షో రాజకీయాల్లో ఆరితేరాడు అని,ప్రచార ఆర్భాటాలు తప్ప నియోజకవర్గ అభివృద్ధి పట్టదు అని ఎద్దేవా చేశారు. ఎవరెన్ని కుట్రలు చేసిన రాబోయే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో ఎగిరేది వైసీపీ జెండానే అని అవినాష్ ధీమా వ్యక్తంచేశారు.రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా జనరంజకంగా పరిపాలన అందిస్తుంటే చూసి ఓర్వలేక ప్రతిపక్ష టీడీపీ అనవసర రాద్ధాంతం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వంలో కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అని, రాబోయే 30 సంవత్సరాలు జగన్మోహన్ రెడ్డి గారే ముఖ్యమంత్రి గా ఉంటారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ,19వ డివిజన్ కార్పొరేటర్ రహేన నాహిద్,కో ఆప్షన్ మెంబెర్ అలీం,వైస్సార్సీపీ నాయకులు నహీద్,షేక్ సుభాని, జగ్జీవన్ రావ్, చింతగుంట విజయ్, పోతురాజు, బోసు ,నాగ లత ప్రభుదాన్,నలీం,పిల్లి వెంకట్, రత్నకుమారి,అనిత, రమ, భత్తులు నాగేశ్వరరావు, ముజాహిద్ గోపాల్, నిమ్మగడ్డ నాగిరెడ్డి, అఫ్సర్ అరుణ్ కుమార్, డేవిడ్, అబ్బాస్. బినియమిన్, రబ్బాని,అస్గర్ ,ఏసుబాబు, ప్రతాప్,మౌలాలి ,రామ్,జావిద్ పటాన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కొరకు "స్పందన"



బుచ్చిరెడ్డి పాళెం ప్రజాపాలన ప్రతినిధి: :బుచ్చి నగర పంచాయితీ కార్యాలయంలో చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి ,నగర కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా నగరంలో పలువురు అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి మాట్లాడుతూ సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కొరకు అహర్నిశలు శ్రమిస్తూ, వారి జీవితాలలో వెలుగులు నింపడమే మా లక్ష్యం అని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక - 1902 ( టోల్ ఫ్రీ ) కు ఎవరైనా ఎప్పుడైనా (24%ఇ%7) కాల్ చేసి తమ అర్జీ స్థితిని తెలుసుకోవచ్చునని అన్నారు.ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను ఆయా విభాగాలకు చెందిన అధికారులకు పంపి క్షేత్రస్థాయిలో త్వరితగతిన పరిష్కరం చూపేందుకు కృషి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు , మున్సిపల్ సిబ్బంది సచివాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కుక్కలతో కరిపించి ..బహిరంగ దాడికి

**మానవత్వం మంచుకైనా లేని హృదయవిదారక సంఘటన**



బుచ్చి టౌన్,ప్రజాపాలన ప్రతినిధి: జొన్నవాడ దేవస్థానంలో రెండురోజుల క్రితం జరిగిన ఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది.మానవత్వం మనుషుల్లో ఉందా అనే హృదయవిదారక సంఘటన చోటుచేసుకుంది.మానవత్వం మంచుకైన లేక బహిరంగ దాడికి పాల్పడిన సంఘటన సాక్షాత్తు అమ్మవారి సన్నిధిలో చోటుచేసుకుంది.ఇక వివరాల్లోకి వెళితే నెల్లూరు జిల్లా జొన్నవాడ క్షేత్రంలో అమానంష ఘటన చోటు చేసుకుంది దొంగనే అనుమానంతో ఓ యువకుడిపై విచక్షణారహితంగా స్థానిక వ్యక్తి రమేష్ దాడికి పాల్పడ్డారు.అంతేకాక పెంపుడు కుక్కతో కరిపించి విచక్షణ రహితంగా కాళ్లతో తన్ని దాడి చేసారు.ఆలయంలో జరిగిన ఈ సంఘటనతో భక్తులు భయాందోళన చెందడమే కాక తీవ్రంగా ఖండించారు.

## తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ బీసీ విభాగం 'లోగో ' విడుదల




విశాఖపట్నం,ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ విశాఖ కార్యాలయం లో తెలుగుదేశం పార్టీ విశాఖ పార్లమెంటరీ బీసీ సెల్ అధ్యక్షులు తమ్మిన విజయెకుమార్ , ప్రధాన కార్యదర్శి అనసూరి మధుసూదనరావు.ఆధ్వర్యంలో బీసీ విభాగం ""లోగో "ను విడుదల చేయటం జరిగింది .మరియు టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు గొల్లంగి ఆనందబాబు, రాష్ట్ర బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు మొల్లి లక్ష్మణ్ రావు , త్రినాధ్. పరదేశి. వరప్రసాద్. మరియు తెలుగుదేశం పార్టీ శాఖ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు, ఏడు నియోజకవర్గాలఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నరు.

## గోపాల కృష్ణయ్య పాఠశాలలో బోయి భీమన్న జయంతి వేడుకలు



బుచ్చి టౌన్, ప్రజా పాలన ప్రతినిధి: బుచ్చి రెడ్డి పాలెం స్థానిక శ్రీ గోపాల కృష్ణయ్య స్కూల్లో బోయి భీమన్న జయంతి వేడుకలు విద్యార్థుల మధ్య పాఠశాల సిబ్బంది ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు వారికి పుష్పాలతో అంజలి ఘటించారు.తదుపరి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ నేలనూతల శ్రీధర్ మాట్లాడుతూ నిరుపేద గా పుట్టినా అద్భుతమైన ప్రతిభతో గొప్ప రచనలు చేసిన మహాను బావుడు శ్రీ బోయి భీమన్న అంటూ కొనియాడారు.గుడిసెలు కాలి పోతున్నాయి,పాలేరు,శివాజీ ప్రభంద%శీ% లాంటి రచనలు గుర్తుకు చేశారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు,పద్మ భూషణ అవార్డ్ గ్రహీత పొందారని తెలియజేశారు.. నేటి తరం విద్యార్థుల వారి పద్యాలను,రచనలు చదివి స్ఫూర్తి పొందాలన్నారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 20వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా ను జయప్రదం చేయండి



అన్నమయ్య జిల్లా,ప్రజాపాలన ప్రతినిధి: చిట్వేలి మండల కేంద్రంలోని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే మహా ధర్నా ను విజయవంతం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు పందికాళ్ళ మణి. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి యదరూరి సుజాత కోరారు. ఈ సందర్భంగా మణి. సుజాత మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పులకు అనుగుణంగా నేటి ధరలు లు ఖర్చు ఆధారంగా వర్కర్లకు కనీస వేతనం రూ..26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కార్మికులకు గత 15 సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతన సవరణ చట్టం చేయనందున కార్మికులు అర్ధాకలితో బ్రతుకుతున్నారని భారత రాజ్యాంగంలో 23.47. ఆర్టికల్ ప్రకారం కార్మికుల శ్రమదోపిడిని నివారించి గౌరవప్రదమైన వేతనాలు ఇచ్చేలా కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.నేడు సరళీకరణ ఆర్థిక విధానాల ఫలితంగా కనీస వేతన సాంప్రదాయానికి కేంద్ర .రాష్ట్ర ప్రభుత్వాలు తూట్లు పొడుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ 2012 నుండి పెరిగిన నిత్యావసర సరుకుల ధరలు. రవాణా. విద్య. వైద్యం తదితర ఖర్చులను దృష్టిలో పెట్టుకొని అన్ సిల్క్ కార్మికుల స్థాయిలోనే నెలకు రూ.26000 వేలు పెంచి అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారుకనీస వేతనాల అన్ని రంగాల్లో కార్మికుల వేతనాలను తక్షణమే సవరించి కనీస వేతనం రూ.26000 వేలు నిర్ణయించి రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కోరారు ఈ ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు పి సుధామణి. గ్రామ సేవకుల సంఘం అధ్యక్షుడు కొరముట్ల సుధాకర్ .కెవిపిఎస్ డివిజన్ కన్వీనర్ ఓబిలి పెంచలయ్య .ఆటో శాఖ కార్యదర్శి కొత్త నాని .ఫీల్డ్ అసిస్టెంట్ యారాసి నరసింహులు. గ్రామసేవకులు నరసింహులు. రమణ .రామయ్య సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చుక్కరామయ్య హత్య కేసులో మిగిలిన నిందితులని అదుపులోకి తీసుకున్న పోలీసులు: రిమాండ్ కు తరలింపు



అన్నమయ్య జిల్లా , ప్రజాపాలన ప్రతినిధి: చిట్వేలి మండల పరిధిలోని సెప్టెంబర్ 11వ తేదీన గట్టుమీద పల్లకి చెందిన చుక్కారామయ్యను హత్య చేసినవారిలో ప్రధాన నిందితుడు ఉప్పలపాటి సుబ్రహ్మణ్యం రాజును ఇప్పటికే అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపిన పోలీసులు సోమవారం రోజున హత్య కేసులో పాల్గొన్న మిగిలిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని చిట్వేల్ పోలీస్ స్టేషన్లో డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి సిఐ విశ్వనాథ్ రెడ్డి ఎస్సై వెంకటేశ్వర్లు తో కలిసి నిందితుల వివరాలను పాత్రికేయులకు వెల్లడించారు వీరిలో గూడూరు సుబ్రహ్మణ్యం రాజు,కుమార్,మహేష్ ,ముగ్గురు ప్రధాన నిందితునికి సహకరించినట్లు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి తెలియజేశారు ఈ హత్య కేసును త్వరితగతిన చేదించిన సిఐ విశ్వనాథరెడ్డిని ఎస్సై వెంకటేశ్వర్లు ను పోలీస్ సిబ్బందిని సహకరించిన ప్రజలను అభినందించారు మన ఆరోగ్య సమస్యలను మంత్రాలతో జీవించడం కేవలం మూఢనమ్మతోని తమకు అన్యాయం జరిగినప్పుడు చట్టపరంగా వెళ్లాలి తప్ప హత్యలకు పాల్పడడం అటువంటి వారికి సహకరించడం శిక్షార్హులే అని జీవితం చాలా విలువైందని ప్రశాంతంగా జీవించడం మంచిదని ఈ సందర్భంగా డిఎస్పి శివ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో చిట్వేలి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## భక్తి మాటున మతోన్మాదం హేయమైన చర్య



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: :కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల నుంచి దేశాన్ని రక్షించేందుకు దేశ రక్షణ బేరి ప్రచార జాత రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు బుచ్చిరెడ్డిపాలెం సిపిఎం మండల కార్యదర్శి గండవరపు శ్రీనివాసులు పేర్కొన్నారు సోమవారం పట్టణంలోని సిపిఎం కార్యాలయం నుండి దేశ రక్షణ బేరి ప్రచార జాత ను జండా ఊపి ప్రారంభించారు.దేశంలో మోడీ ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గపు చర్యలను ఎండగడుతూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రచార జాత పట్టణం మీదుగా గ్రామాల వైపు నడిచింది.మండలంలోని పంచేడు మినగల్లు పెనుబల్లి బాపనపాడు కాగులపాడు దామరమడుగు పల్లిపాలెం గ్రామాలలో ఈ దేశ రక్షణ భేరి ప్రచార జాత కొనసాగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మతరాజకీయాలను రెచ్చగొడుతూ మనుషుల మధ్య మత కల్లోలాలను సృష్టిస్తోందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమాన్ని మరిచిన కేంద్ర ప్రభుత్వం ప్రజల భావోద్వేగాలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. దేశ సంపదను కార్పొరేట్లకు కారుచౌకగా దోచి పెట్టేందుకు రెడ్ కార్పెట్ పరిచిందని ఆరోపించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో మతోన్మాదంను పెంచి పోషిస్తున్నారని పేర్కొన్నారు. పెట్రోల్, డీజీల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఇచ్చిన వాగ్దానాలను మైమరిపించేందుకు మతోన్మాదాన్ని,భక్తి భావాన్ని పైకి చూపుతున్నారని అన్నారు. ముత్తుకూరు థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని, రైల్వే, విశాఖ ఉక్కు కర్మాగారం వంటి వాటిని పెట్టుబడిదారులకు అప్పనంగా అప్పజెప్పే విధంగా కేంద్రం పావులు కదుపుతోంది అని పేర్కొన్నారు.కేంద్రంలో అవలంభిస్తున్న విధివిధానాల కు అనుగుణంగా వత్తాసు పలుకుతూ రాష్ట్రంలో జగన్ మోహన్ రెడ్డి చర్యలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.దేశాన్ని సంక్షోభంలో దించిన ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కూలదోసి ప్రజలే బుద్ధి చెప్పాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిఐటియు నాయకులు వ్యవసాయ రైతు సంఘం నాయకులు మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నిమ్మకాయల



రావులపాలెం,ప్రజాపాలన ప్రతినిధి: పంచాయతీ కార్యదర్శులజిల్లా ప్రధాన కార్యదర్శిగా రావులపాలెం మండలం వెదిరేశ్వరం, గోపాలపురం పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న నిమ్మకాయల సాయిరాం ఎన్నికయ్యారు. ఆదివారం డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం క్షత్రియ కళ్యాణమండపంలో నూతనకార్యవర్గ ఎన్నిక సమావేశం జరిగింది. సీనియర్ అధికారుల పర్యవేక్షణలో, పూర్వపు అధ్యక్ష కార్యదర్శులు జొన్నాడ నరసింహారావు, ఎం విజయారెడ్డిలు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు, ఈ సందర్భంగా జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షులుగా ఆర్. ఎస్ సూరపరాజును, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయిరాం ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా వ్యాప్తంగా ముప్పై ఐదు మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహకులు తెలిపారు. పంచాయితీ కార్యదర్శుల జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాయిరాం ఎన్నికవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు, రావులపాలెం ఎంపీడీఓ జి రాజేంద్రప్రసాద్, ఇఓఆర్డి గంగుల కృష్ణ, పంచాయితీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు అభినందించారు.

## బుచ్చి గ్రంథాలయం పునఃప్రారంభం



బుచ్చి టౌన్ ప్రజాపాలన ప్రతినిధి: : బుచ్చిరెడ్డి పాళెం నగరంలో ఇటీవల లైబ్రేరియన్ మోసపూరిత చర్యతో కొద్దికాలం గా స్థానిక పార్క్ వద్ద లైబ్రరీ సిబ్బంది లేక జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మూసివేయబడిన సంగతి విదితమే.లైబ్రైరీ మూసివేత పై అటు విద్యార్థులకు ఇటు నిరోద్యోగులకు కొంత అసహనం వ్యక్తం అయింది.దింతో వారి సమస్యలను తెలుసుకుని సమస్య పరిష్కార దిశగా నగర చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చూపారు.దింతో స్పందించిన గ్రందాలయ చైర్మన్ దొంతు శారద గ్రంధాలయ ఉద్యోగిని నియమించి గ్రంథాలయం పునఃప్రారంభించారు.దింతో విద్యార్థులు,నిరోద్యోగులు ,విశ్రాంత పాఠకులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి, శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్గదర్శి కేసులో రామోజీకి నోటీసులు



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: మార్గదర్శి కేసులో రామోజీరావుకు, ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. సుప్రీంకోర్టులో ఈ కేసుపై సోమవారం విచారణ జరిగింది.కేసుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం తరపున వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు పిటిషనర్ ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు.ఈ విషయంపై ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. 'మార్గదర్శి కేసులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ దాఖలు చేసిన పిటిషన్‌పై రామోజీరావుకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. 4 వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. మార్గదర్శిలో చేసింది నేరమా కాదా అనే విషయంపై వాదనలు కొనసాగనున్నాయి. ఏపీ ప్రభుత్వం మార్గదర్శి కేసులో ప్రధాన పాత్ర పోషించబోతుంది.తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా మార్గదర్శి కేసులో పిటిషన్ దాఖలు చేయాలని కోరడం జరిగింది. రెండు నెలలు అవుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఇంకా వకాలత్ దాఖలు చేయలేదు. కేసీఆర్ చెప్పిన తర్వాత కూడా రెండు నెలల నుంచి పిటిషన్ దాఖలు చేయడం ఎందుకు ఆలస్యం అయిందో అర్థం కావడం లేదు.మార్గదర్శి కేసులో రామోజీరావు కూడా సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఖాతాదారుల నుంచి డిపాజిట్లు ఎంతోమంది తీసుకుంటున్నారు వారిని ఒక విధంగా, రామోజీరావును ఒక విధంగా చూడొద్దని కోర్టును కోరడం జరిగింది. డిపాజిట్లు తీసుకోవడం నేరమా కాదా అనేది మాత్రమే కోర్టును అడుగుతున్నాం. ఎవరెవరు డిపాజిట్లు చేశారో వారి పేర్లు అన్ని కూడా నా దగ్గర ఉన్నాయి' అని పిటిషనర్ ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు.

## ఐదు రూపాయలకే భోజనం... ప్రారంభించిన జ్యోతుల శ్రీనివాస్



యు కొత్తపల్లి,ప్రజాపాలన ప్రతినిధి: జనసైనికులు ఆధ్వర్యంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన నాయకులు మూరలశెట్టి సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం కొత్తపల్లి గ్రామం సురక్ష మల్టీస్పెషల్టి హాస్పిటల్ ప్రాంగణంలో జనసేన తరపున పేదవారి ఆకలి తీర్చే సేనాని ఐదు రూపాయలకే భోజనం అంటూ వాహనం ఏర్పాటు చేశారు. ఈ వాహనంలో 5 రూపాయలకు ఏర్పాటు చేసిన మొదటిగా రైస్, కర్రీ, పప్పు, పచ్చడి, పెరుగు లతో కూడిన భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సురక్ష మల్టీస్పెషల్టి హాస్పటల్ అధినేత జ్యోతుల శ్రీనివాస్. మణికంఠ క్యాటరింగ్ గంపల సత్తిరాజు, కొత్తపల్లి రాజు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.



## వినాయక్ లో విక్రమార్కుడు కనిపిస్తున్నాడు



ఏదైనా విషయంలో ఫెయిల్ అయితే దాన్ని వదిలేయకుండా అందులో విజయం సాధించే వరకు ప్రయత్నాలు చేసేవారిని పట్టువదలని విక్రమార్కుడు అంటారు. అది మంచి పద్ధతి.. ఒక ఫ్లాప్ రాగానే వదిలేసి వెళ్లకుండా ప్రయత్నిస్తేనే సూపర్ హిట్స్ వస్తాయి... సూపర్ స్టార్స్ అవుతారు అంటూ చాలా మంది హీరోలు.. చాలా మంది దర్శకులు నిరూపించారు. ఇప్పుడు ఆ పట్టు వదలని విక్రమార్కుడిని ప్రముఖ దర్శకుడు వి వి వినాయక్ తనలో చూపించబోతున్నాడు. ఈయన దర్శకుడిగా వరుసగా నిరాశ పర్చుతున్నా కూడా సక్సెస్ కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాడు. ఇదే సమయంలో ఆయనకు నటనపై ఉన్న ఆసక్తితో పట్టువదలని విక్రమార్కుడు తరహాలో ప్రయత్నం చేస్తున్నాడు. వినాయక్ కి నటనపై ఆసక్తిని గుర్తించిన దిల్ రాజు సీనయ్య అనే సినిమాను మొదలు పెట్టిన విషయం తెల్సిందే. సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి అయిన తర్వాత ఔట్ పుట్ సరిగా రావడం లేదు అంటూ ఆపేశారట. నటనపై తనకు ఉన్న ఆసక్తితో వినాయక్ మరో సినిమాను చేసేందుకు సిద్ధం అవుతున్నాడు అనే వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో ఛత్రపతి రీమేక్ ను వినాయక్ రూపొందిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విడుదల అయిన తర్వాత స్వీయ దర్శకత్వంలో ఒక సినిమాను నిర్మించి అందులో తానే నటించేందుకు వినాయక్ స్క్రిప్ట్ ను రెడీ చేస్తున్నాడట. వినాయక్ ఇమేజ్ మరియు బాడీ లాంగ్వేజ్ తో పాటు వయసుకు తగ్గ పాత్రతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడని సమాచారం అందుతోంది. వినాయక్ నటుడిగా ఈసారైనా పూర్తి స్థాయిలో ప్రేక్షకుల ముందుకు వచ్చి సక్సెస్ ని దక్కించుకునేనా అనేది చూడాలి.

## వరుణ్ తేజ్ పాన్ ఇండియా మేకర్ అతనేనా?



మెగా వారసుడు వరుణ్ తేజ్ మెగా బాండింగ్ తో టాలీవుడ్ లో దూసుకుపోతున్నాడు. ఇప్పటికే నటుడిగానూ సక్సెస్ అయ్యాడు. వరుణ్ లో ఓవర్ హైట్ చూసి మెగాస్టార్ డాన్సులు చేయగలడా? అని సందేహపడినప్పటికీ పెదనాన్న భయాన్ని అనతి కాలంలోనే పోగొట్టాడు. నటుడిగా..మంచి డాన్సర్ గా పేరు సంపాదించాడు. ఇక కంటెంట్ పరంగా మెగా హీరోలందరికంటే భిన్నంగా ఎంపిక చేసుకుని ముందుకు సాగుతున్నాడు. ఓ వైపు కమర్శియల్ సినిమాలు చేస్తూనే మరోవైపు ఇన్నోవేటివ్ గానూ వెళ్లడం వరుణ్ లో యూనిక్ క్వాలిటీగా చెప్పొచ్చు. మెగా కాపౌండ్ నుంచి చాలా మంది హీరోలున్నారు. కానీ వాళ్లందరికంటే వరుణ్ లో కనిపించే రేర్ క్వాలిటి ఇది. తనలో ఆ వే ఆఫ్ థింకింగ్ నే మెగా హీరోల నుంచి వరుణ్ ని వేరు చేస్తుందని చెప్పొచ్చు. కంచె అంతరిక్షం లాంటి సినిమాలు చేయాలంటే ఎంతో ధైర్య కావాలి. అవన్నీ తనలో ఉన్నాయని కెరీర్ ఆరంభంలోనే ప్రూవ్ చేసాడు. తెలుగు మార్కెట్ పరంగా వరుణ్ ఇమేజ్ తిరుగులేదిప్పుడు. అందుకే మెగా హీరో ఇప్పుడు పాన్ ఇండియా మార్కెట్ పై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. నిన్నటి రోజున వరుణ్ తన 13వ చిత్రాన్ని కూడా ఖరారు చేసిన సంగతి తెలిసిందే. దీన్ని పాన్ ఇండియాలో ప్లాన్ చేస్తున్నారు. ఆకాశాన్నే తాకేందుకు అంటూ సినిమా లైన్ గురించి హింట్ ఇచ్చేసాడు. ఎంతో ఆసక్తిగా స్క్రిప్ట్ చదవడం..చివర్లో ఆ స్క్రిప్ట్ పై ఎయిర్ క్రాఫ్ట్ బొమ్మని ఉంచడం . ఆసమయంలో టేకాఫ్ శబ్ధాలు వినిపించడం వంటివి ప్రచార చిత్రంలో కనిపించాయి. దీంతో ఈ కథ యుద్ధ నేపథ్యంలో సాగే సినిమాగా తెలుస్తోంది. కొన్ని వాస్తవ సంఘటనలు ఆధారంగా రూపొందిస్తున్నట్లు లీకుందుతున్నాయి. ఈ నేపథ్యం లో వరుణ్ పాన్ ఇండియా సినిమాని యూనివర్శల్ అప్పీల్ ఉన్న కథతోనే ప్రేక్షకుల ముందుకొస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈసినిమాకి దర్శకత్వ బాధ్యతలు ఎవరు తీసుకుటున్నారు? అన్నది ఎక్కడా రివీల్ చేయలేదు. కేవలం స్టోరీ లైన్ మాత్రమే రివీల్ చేసారు. దీంతో ఈ పాన్ ఇండియా సినిమాకి కొత్త వాళ్లే దర్శకత్వం వహించే అవకాశం ఉందని సోర్సెస్ చెబుతున్నాయి. గతంలో అంతరిక్షం సినిమాకి సంకల్ప్ రెడ్డి దర్శకత్వం వహించాడు. టాలీవుడ్ కి కొత్త ట్రెండ్ ని పరిచయం చేసింది అతనే. అంతకు ముందు సముద్ర గర్భం నేపథ్యంలో సాగే ఘాజీ చిత్రాన్ని కూడా సంకల్ప్ నే తెరకెక్కించారు. ఆ సినిమా పెద్ద హిట్ అయింది. అంతరిక్షం విమర్శకులు మెచ్చిన చిత్రంగా నిలిచింది. ఈ నేపథ్యంలో వరుణ్ తో ఛాన్స్ తీసుకోవడానికి అతనికే సాధ్యమవుతుంది? అన్న వార్త బలంగా వినిపిస్తుంది. ఇప్పటికే సంకల్ప్ వద్ద ఇలాంటి కథలు చాలానే ఉన్నాయని పలు సందర్భాల్లో రివీల్ చేసారు. మరి వరుణ్ దర్శకుడు ఎవరు? అన్నది 19వ తేదీని క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

## తమన్నాకి ఇంకా పెళ్లి సమయం రాలేదంట!



మిల్కీబ్యూటీ తమన్నా క్రేజ్ గురించి చెప్పాల్సిన పనిలేదు. టాలీవుడ్..కోలీవుడ్ ని ఓ ఊపేసిన బ్యూటీ. బాలీవుడ్ లోనూ అదే రేంజ్లో ఫేమస్ కావాలని ప్లాన్ చేసింది. కానీ అమ్మడు అక్కడ అనుకున్నంత గా సక్సెస్ కాలేదు. అయినా ప్రయత్నాలు విరమించలేదు. వచ్చిన అవకాశాలు వినియోగించుకుంటూ ముందుకు సాగుతోంది. ఇప్పటికీ తనని స్టార్ గా మలిచిన సౌత్ ఇండస్ట్రీని విడిచిపెట్టలేదు. ఇక్కడా కీలక పాత్రల్లో కొనసాగుతుంది. 30 ప్లస్ లోనూ మిల్క్ బ్యూటీ సత్తా చాటుతోంది. ఇలా వృత్తిగతంగా అంతా సంతోషంగానే సాగిపోతుంది. మరి వ్యక్తిగతంగా పెళ్లి సంగతేంటి? అంటే? ఆ విషయం ఇంకనూ తేల్చడం లేదు. అవును. పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు? అన్న ప్రశ్న రెయిజ్ అయినప్పుడు తెలివిగా స్కిప్ కొట్టింది. వ్యక్తిగతంగా నేనెంత పరిణతి చెందానో? అమ్మనాన్న ఆలోచనల్లోనూ అంతే పరణతి కనిపిస్తుంది. నా కెరీర్ ని గమనిస్తున్నవాళ్లు పెళ్లి అంటూ ఏ రోజు ఒత్తిడి తీసుకురాలేదు. ఆ సమయం వస్తే ఎంతో సంతోషంగా ఆ విషయాన్ని ఇంట్లోనూ..మీడియాకి చెబుతాను అంది. అంటే తమన్నా ఇంట్లో పెళ్లి సంబంధాలు ఇంకా చూడటం మొదలు పెట్టలేదా? అంటూ నెటి జనులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఆ హీరో కోసమే ప్రత్యేకంగా వచ్చానన్న బన్నీ

మెగా టీంలో ఒకడిగా మొదలైన బన్నీ ప్రయాణం.. కొంత కాలం నుంచి అంతకు మించిన అన్నట్లుగా మారటం తెలిసిందే. ఇదే విషయాన్ని చెప్పేలా అతడి మాటలు.. చేష్టలు చెప్పేస్తున్నాయి. అదేమైనా తప్పా? అంటే తప్పా? అంటే.. అలా అనలేం కానీ.. తనదైన ముద్ర కోసం ప్రయత్నిస్తున్నాడని మాత్రం చెప్పొచ్చు. తానెంత బిజీగా ఉన్నా.. స్నేహం కోసం.. తనను ఇష్టపడే వారు సాయం అడిగితే.. కాదనకుండా వారికి అవసరమైనది చేసి పెడతానన్న విషయాన్ని చేతల్లో చూపించి.. మాటల్లో చెప్పుకొచ్చారు అల్లుఅర్జున్. ఈ వారం విడుదల కానున్న మూవీ 'అల్లూరి'. శ్రీవిష్ణు హీరోగా నటించిన ఈ మూవీలో కయాదు లోహార్ హీరోయిన్ గా నటిస్తున్నారు. ప్రదీప్ వర్మ దర్శకత్వం వహించిన ఈ మూవీ




ప్రీరిలీజ్ ఫంక్షన్ కు బన్నీ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన బన్నీ.. తనకు ఇష్టమైన వ్యక్తి శ్రీవిష్ణు అని చెప్పుకొచ్చారు. ప్రేమ్ ఇష్క్ కాదల్ లో ముగ్గురు హీరోలు ఉంటే.. శ్రీవిష్ణుది ఒక పాత్ర అని.. అతను చాలా బాగా చేశాడని.. అప్పటి నుంచి అతడంటే తనకు ప్రత్యేకమైన ఇష్టం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి అతడి సినిమాల్ని తాను గమనిస్తున్నానని.. అతడికొక మంచి అభిరుచి ఉంటుందన్న బన్నీ.. తాను పుష్ప2తో బిజీగా ఉన్నట్లు చెప్పారు. 'ఇక వేడుకలకు వెళ్లకూడదనుకున్నా. శ్రీవిష్ణు ఇప్పటివరకు నన్నెప్పుడూ సాయం అడగలేదు. తన సినిమాను తాను సరిగా ప్రచారం చేసుకోవటం లేదన్నాడు. మీరు వస్తే నాకు చాలా మేలు అవుతుంది అన్నాడు. అప్పుడే వేడుకకు రావాలనుకున్నా. ఈ మూవీ ప్రేక్షకుల మెప్పు పొందాలని కోరుకుంటున్నా' అని పేర్కొన్నారు అల్లు అర్జున్. కరోనా తర్వాత అంతా సినిమాల గురించి మాట్లాడుతున్నారని.. సినిమాల్ని ప్రేక్షకులు ఆదరించే విషయంలో చిన్నా.. పెద్ద అనే తేడా లేదని.. సినిమా బాగుంటే ఆదరిస్తున్నారన్నారు. సినిమాల పరంగా మంచి ట్రెండ్ లో ఉన్నామని.. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్న బన్నీ.. అల్లూరు సక్సెస్ మీద ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అంతా బాగానే ఉంది కానీ.. సాయం చేయమని అడిగిన విషయాన్ని బన్నీ కాకుండా.. హీరోనో.. దర్శకుడో చెప్పి ఉంటే బాగుండేది. ఈ విషయంలో బన్నీ కాస్త ఆలోచిస్తే బాగుంటుందేమో?

## రవితేజ సినిమాలో తన పాత్ర పై రేణూ దేశాయ్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ !



మాస్ మహారాజ్ రవితేజ హీరోగా టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ రాబోతుంది. ఇండియన్ రాబిన్ హుడ్ గా పేరుగాంచిన స్టువర్ట్ పురానికి చెందిన వ్యక్తినే ఈ 'టైగర్ నాగేశ్వరరావు'. ఈ సినిమాలో రేణు దేశాయ్ చాలా కాలం తర్వాత కీలక పాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే. దాదాపు 18 ఏళ్ల విరామం తర్వాత పవన్ కళ్యాణ్ మాజీ భార్య, నటి రేణు దేశాయ్ తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించింది. ఈ సినిమా గురించి రేణూ దేశాయ్ తన ఇన్స్టాగ్రామ్ లో ఒక పోస్ట్ పెట్టింది. "హేమలత లవణం గారి వంటి స్ఫూర్తిదాయకమైన పాత్రలో నేను బాగుంటాను అని నన్ను నమ్మినందుకు డైరెక్టర్ వంశీకృష్ణకు కృతజ్ఞతలు" అని చెప్పుకొచ్చింది. పైగా రేణు తన సన్నివేశాల స్క్రిప్ట్‌ను కూడా పోస్ట్ చేసింది. ఇక ఈ చిత్రం రవితేజ కెరీర్‌లోనే ప్యాన్ ఇండియా సినిమాగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. ఎంతైనా టైగర్ నాగేశ్వరరావు విషయాలు బాగా ఇంట్రెస్టింగ్ గా ఉంటాయి. పైగా రవితేజ హీరో.. కాబట్టి ఈ సినిమా పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడం ఖాయం. మరి రవితేజకు ఈ 'టైగర్ నాగేశ్వర రావు' ఎంతవరకూ హిట్ ని ఇస్తాడు అనేది చూడాలి. సినిమాలో అయితే, హీరో పాత్ర దొంగతనం చేసే సీన్స్ చాలా కామెడీగా ఉంటాయట. దర్శకుడు వంశీ ఈ సినిమాని ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు.

## ఎంత మెగాస్టార్ సినిమా అయినా మరీ ఇలా ఏంటి భయ్యా?

మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటించిన గాడ్ ఫాదర్ సినిమా అక్టోబర్ 5వ తారీకు దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. పరిస్థితి చూస్తుంటే నిజంగానే అక్టోబర్ 5వ తారీకు సినిమా బాక్సాఫీస్ వద్దకు రాబోతుందా... సినిమా వాయిదా వేసే ఉద్దేశ్యంలో ఏమైనా చిత్ర యూనిట్ సభ్యులు ఉన్నారా అంటూ స్వయంగా మెగా ఫ్యాన్స్ లో వ్యక్తం అవుతున్నాయి. అందుకు కారణం సినిమా విడుదలకు కనీసం రెండు వారాల సమయం కూడా లేదు. అయినా కూడా ప్రమోషన్ కార్యక్రమాలు షురూ అవ్వలేదు. ఈ మధ్య కాలంలో సినిమాలకు నాలుగు అయిదు వారాల నుండే ప్రమోషన్ కార్యక్రమాలు చేస్తున్నారు. పెద్ద సినిమాలకు నెలల తరబడి ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహించాల్సిన పరిస్థితి. సినిమాల యొక్క ఫలితం కచ్చితంగా ప్రమోషన్ కార్యక్రమాల పై ఆదారపడి ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఆ విషయం మెగాస్టార్ కి తెలియనిది కాదు. అయినా కూడా ఆయన గాడ్ ఫాదర్ సినిమా ప్రమోషన్ విషయంలో బద్దకంగా వ్యవహరిస్తున్నారు అంటూ అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలుగు మరియు హిందీల్లో ఈ సినిమా విడుదల చేయబోతున్నట్లుగా మొన్నటి వరకు వార్తలు వస్తున్నాయి. ఇప్పుడు హిందీలో విడుదల చేసే విషయమై ఆలోచనలో పడ్డారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. సినిమాలో సల్మాన్ ఖాన్ ఉండటంతో హిందీలో విడుదల చేస్తే బాగుంటుందని అంతా భావిస్తున్నారు. కానీ హిందీ విడుదల విషయమై సస్పెన్స్ కొనసాగుతోంది. ఇక ప్రమోషన్ విషయంలో మేకర్స్ మాది




మెగాస్టార్ చిరంజీవి సినిమా.. సల్మాన్ ఖాన్ ఉన్నాడు. కనుక సినిమాకి ప్రమోషన్ అక్కర్లేదు. జనాలు పోస్టర్ లను చూసి ఎగబడి వచ్చేస్తారని మేకర్స్ భావిస్తున్నారేమో. ఎంత మెగాస్టార్ చిరంజీవి సినిమా అయినా.. ఎంత సల్మాన్ ఖాన్ నటించిన సినిమా అయినా కూడా మరీ ప్రమోషన్ కార్యక్రమాలు లేకుండా సినిమాను జనాల్లోకి ఎలా తీసుకు వస్తారు అంటూ కొందరు విమర్శిస్తున్నారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్నా కూడా దర్శకుడు మోహన్ రాజా ఇప్పటి వరకు మీడియా ముందుకు రాలేదు. అసలు ఆయన ఏం చేస్తున్నాడు.. ఎక్కడ ఉన్నాడనే విషయమే క్లారిటీ లేదు. కనీసం సినిమా ప్రమోషన్ సమయంలో అయినా ఆయన మీడియా ముందుకు వస్తాడా అంటూ కొందరు మీడియా వర్గాల వారు చర్చించుకుంటున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com